Reg. No.3435/57 Postal Reg. No. H/HD 901/2006-8

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మ సమాజ పక్షమున 1914 నుండి ప్రచురింపబడుచున్నది.

# DHARMASADHANI

A JOURNAL IN TELUGU & ENGLISH DEVOTED TO SPIRITUAL, MORAL, SOCIAL AND CULTURAL IDEALS, PUBLISHED BY ANDHRA BRAHMO SAMAJAM SINCE 1914

సంపుటి (22) May మే 2018 సంచిక (3)



Editor : Ravi Sankar Banda Associate Editor : Ch.Keshav Chand

చిరునామా : హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ మందిరము, హనుమాన్ టేక్‌డి, అబిడ్స్, హైదరాబాదు - 500 001.
Address : Hyderabad Deccan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500 001.

Telephone : 07093927442, 07093927443

E-mail :info@dharmasadhani.org website : www.dharmasadhani.org

సంపాదక వర్గము :

దాములూరి మధు బిందు, సిలువేరు సుదర్శన్, దేవగుప్తాపు సార్వభౌమారావు

Printed & Published by M. Ajay Gowtham for the Andhra Brahmo Samaj, Hyderabad
Printed at Saptagiri Printing Works, Vidyanagar, Hyderabad - 500 044.

చందా : రూ. 100/- (3 సం॥లకు) పోషకులు (PATRON) రూ. 500/- విడి పత్రిక :రూ. 10/-

## విషయ సూచిక


1. సంపాదకీయం : బందా రవి శంకర్ 1

2. సృష్టి కర్తతో సంభాషణ : డా. జ్యోత్స్నా ఇలియాస్ 3

3. బ్రాహ్మధర్మము : మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ 4

4. మూర్తిపూజ : స్వామి దయానంద సరస్వతి 5

5. ఆంధ్ర బ్రహ్మ సమాజము 80 వ వార్షిక సమ్మేళనము 24, 25 మార్చి 2018, హైదరాబాద్ – అధ్యక్షోపన్యాసం : చల్లా కేశవచంద్ 8

6. సంఘసంస్కరణలు ఆవశ్యకత : సిలువేరు సుదర్శన్ 10

7. ఆంధ్ర బ్రహ్మసమాజ 80వ వార్షిక సమ్మేళనం 24, 25 మార్చి 2018, హైదరాబాద్ – సమీక్ష : డా. జ్యోత్స్న ఇలియాస్ 12

8. Social Reforms Required for todays society : Himakar Tata 15

9. Brief Review Report on 80th Annual Conference of Andhra Deccan Brahmo Samaj : Ch. Keshav Chand 17

10. What is God and what is not God : Rajesh 20

11. సమాజ వార్తలు, సందేశములు : 22

12. విరాళములు : 23

13. బ్రహ్మ సమాజ క్యాలెండర్ (మే, జూన్) : చల్లా కేశవచంద్ 24


బ్రహ్మ సమాజమును శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ 1828లో స్థాపించారు. అత్యంత ప్రాచీనములు, సనాతనములైన వేద గ్రంథాలలో వివరించబడిన ఏకేశ్వరోపాసన, సర్వమత సౌభ్రాతృత్వం, హేతుపూర్వక మత దృక్పధం, వసుధైకకుటుంబం వంటి సిద్ధాంతాలను అనుసరించు వారి సమూహమే బ్రహ్మసమాజం. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, బ్రహ్మానంద కేశవచంద్ర సేన్, పండిట్ శివనాథ శాస్త్రి, కందుకూరి వీరేశలింగం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు మొదలైన వారు దీనిని ఎంతో వ్యాప్తి చేసారు.



DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (22) May మే - 2018 సంచిక (3)

సంపాదకీయం

## ఇన్ద్రో వజ్రీ హిరణ్యయ:

- బందా రవి శంకర్

గత సంచిక యందు ఇన్ద్ర: నామము పరమైశ్వర్యశాలి అయిన పరమేశ్వరుడిని మాత్రమే సూచించునని తెలుసుకున్నాము. ఇంకా పురాణములు, ఇతిహాసములు ఇత్యాది అవైదిక గ్రంథములు ఏ విధముగా దివ్యాతిదివ్యమైన ఇన్ద్ర: నామమును వక్రీకరించి అపోహలను, కట్టు కథలను కల్పించినవో కూడా తెలుసుకున్నాము. ఈ సంచిక యందు ఇన్ద్ర: నామము చుట్టూ ఉన్న మరిన్ని అపోహలను, ఇంద్రుడి ఆయుధముగా చెప్పబడే వజ్రాయుధమునకు సంబంధించి ప్రచారంలో ఉన్న కొన్ని కట్టు కథలను వివరముగా పరిశీలిద్దాము.

కొన్ని అవైదిక గ్రంథముల ప్రకారం ఇన్ద్ర: నామము అరిషడ్వర్గములు, దురలవాట్లు కలిగిన ఊహాజనితమైన ఒక దేవుని పాత్రను (character) సూచించును. ఇంకా ఈ గ్రంథముల యందు ఇంద్రుడిని మత్తుపదార్థాలకు బానిసగా, స్త్రీ లోలుడిగా, అనైతికమైన పనులు చేసి ఇబ్బందులను ఎదుర్కొనే మూర్ఖునిగా, ఆవేశము, తొందరపాటుతో తప్పులు చేసి పశ్చాత్తాపపడే తెలివి తక్కువ వాడిగా చిత్రీకరించారు. ఉదాహరణకు ఈ క్రింది కథను పరిశీలించండి. కొన్ని పురాణాల ప్రకారం విష్ణువు అవతారమైన కృష్ణుడు ఇంద్రుడిని పూజించవద్దని చెప్పగా గోకులవాసులు ఇంద్రుడిని పూజించలేదట. దానికి కోపగించిన ఇంద్రుడు గోకులంపై వర్షమును కురిపించగా కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తి వారందరిని కాపాడాడట. ఆ తర్వాత తన తప్పు తెలుసుకున్న ఇంద్రుడు వర్షమును ఆపు చేసి కృష్ణుడిని క్షమాపణ వేడుకున్నాడని చెప్తారు. అలాగే బౌద్ధ, జైన మతాలలో కూడా ఇంద్రుడిని పునర్జన్మలతో బాధపడే దేవునిగా చిత్రీకరించారు.

కొన్ని పురాణములయందు ఇంద్రుడిని అసూయతో, క్రోధంతో రగిలిపోయే క్రూరునిగా చిత్రీకరించారు. ఉదాహరణకు ఈ క్రింది కథను గమనించండి. ఒకానొకప్పుడు ఇంద్రుడు మహా అస్త్రాలను దధీచి అనే ఋషికి నేర్పి వాటిని మరెవ్వరికీ నేర్పరాదని, అలా నేర్పితే దధీచి శిరస్సును ఖండిస్తానని తెలిపాడట. కాని అశ్వినీ దేవతలు దధీచిని ఇంద్రుడు నేర్పిన విద్యలను తమకు నేర్పమని కోరగా అందుకు అంగీకరించిన దధీచి ఇంద్రుడు విధించిన నిబంధనను వారికి తెలియజేశాడట. దేవ వైద్యులు, శస్త్రచికిత్సవిద్యా నిపుణులైన అశ్వినీ దేవతలు దధీచి తలను ఖండించి, ఆ స్థానంలో ఒక అశ్వం శిరస్సును ఉంచి, తద్వారా మహాశాస్త్రాలను అధ్యయనం చేశారట. ఈ విషయం తెలిసిన ఇంద్రుడు అసూయతో, క్రోధంతో దధీచి అశ్వ శిరస్సును ఖండించగా, వెంటనే అశ్వినీ దేవతలు తాము భద్రపరిచిన దధీచి నిజ శిరస్సును తిరిగి స్వస్థానంలో అతికించి ఆయనను బ్రతికించినారట.

ఇప్పుడు ఇంద్రుడి వజ్రాయుధమునకు సంబంధించి వేదముల యందు తెలిపిన విషయములను, ప్రచారములో ఉన్న అపోహలను వివరముగా పరిశీలిద్దాము. వేదములో చాలా విషయములు సులువుగా అర్థమగుట కొరకు వివిధ రకముల ఉపమానాలతో పోల్చి చెప్పారు. అదేవిధముగా ధృఢమైన, కఠినమైన పరమేశ్వర నియమములను, శిక్షలను పలుమార్లు ధృఢముగా, కఠినముగా ఉండు వజ్రముతో పోల్చి చెప్పారు.

పరమైశ్వర్యశాలియైన పరమేశ్వరుడు వజ్రము కంటే ధృఢమైన, కఠినమైన నియమావళిని ఏర్పరచి సమస్త విశ్వమును ఎంతో నియమబద్ధముగా, లయబద్ధముగా

నియంత్రించుచున్నాడు. ఆయన విధించిన నియమావళిని అనుసరించియే భూమి సూర్యుని చుట్టూ గంటకు సుమారు లక్ష కిలోమీటర్ల వేగమున తిరుగుచున్నది, మన గుండె నిముషానికి 70 నుండి 80 సార్లు కొట్టుకుంటుంది. సూర్యుని కాంతి భూమిని చేరుటకు 8 నిముషముల 15 సెకనుల సమయము పడుతుంది. ఈ విషయములను క్రింద తెలిపిన వేదశ్లోకము సమర్థించుచున్నది.

**ఇన్ద్ర ఇద్ధర్యో: సచా సమ్మిశ్ల ఆ వచోయుజా। ఇన్ద్రో వజ్రీ హిరణ్యయ:॥ (ఋగ్ - 1-7-02)**

**తాత్పర్యము:** పరమేశ్వరుడు జ్యోతిర్మయమైనటువంటి సర్వ లోకములను వెలిగించుచున్నాడు. ఆయన యొక్క ఐశ్వర్యములు అన్ని పదార్థముల యందు సమ్మిశ్రితమై ఉన్నవి. ఆయనయే సమస్త విశ్వమును వజ్రతుల్యమైన నియమముల ద్వారా నడుపుచున్నాడు, నియంత్రించు చున్నాడు మరియు తుదకు హరించుచున్నాడు. ఎల్లరు వేదోక్త స్తుతులతో సదా ఆయననే కీర్తించి సాఫల్యమును పొందవలెను.

ప్రకృతికి ఇంతటి దృఢమైన నియమాలను విధించినటువంటి పరమేశ్వరుడు మానవులందరి మార్గదర్శకత్వము కొరకు బ్రహ్మధర్మ నియమాలను విధించినాడు. మనుషులు ఈ నియమావళిని తెలుసుకొని, నడుచుకొనినట్లైతే పరమేశ్వరుడు వారిలో ఉన్న వృత్రుని సంహరించి (చెడుని రూపుమాపి) సాఫల్యమును ప్రసాదించునని వేదముల యందు స్పష్టముగా తెలుపబడినది. కాని ఇందుకు భిన్నముగా మనిషి అహంకరించి బ్రహ్మధర్మ నియమావళి ఉల్లంఘించినట్లయితే పరమేశ్వరుడు కఠినముగా శిక్షించునని రుద్ర నమకము, రుద్ర చమకము ఇత్యాది వేద భాగములయందు స్పష్టముగా తెలుపబడినది. ఇంకా ఈ శిక్ష తప్పించుకొనుటకు వీలుగానిదిగా, అత్యంత కఠినమైనదిగా ఉండునని తెలుపుతు, దీనిని వజ్రముతో, రాగితో తయారుచేయబడిన దృఢమైన ఆయుధము వలన కలిగే శిక్షతో అలంకారికముగా పోల్చారు. అంతేకాని పరమేశ్వరుడు దుష్టులను శిక్షించుటకు ఒక ప్రత్యేకమైన ఆయుధమును ఉపయోగించడని గ్రహించవలెను.

కావున మానవులెల్లరు అన్ని సంశయములను, శషభిషలను, అపోహలను వీడి, అన్నబలాదులను ఒసంగునటువంటి, వజ్రము కంటే అత్యంత దృఢమైన విశ్వ వ్యవస్థలను, విశ్వ నియమావళిని, శిక్షాస్మృతులను ఏర్పరిచినటువంటి పరమేశ్వరుని ఆజ్ఞలకు సదా బద్ధులై జీవించుచు, ఆయననే వేడుకొనుచు సాఫల్యమునొంద వలెను. ఈ విషయములనే క్రింది వేదమంత్రము సమర్థించుచున్నది.

**న కి ఇన్ద్ర త్వదుత్తరం న జ్యాయో అస్తి వృత్రహన్। న క్యేవం యథా త్వమ్॥**

**(సామ పూర్వ-03-01-01-10)**

**తాత్పర్యము:** పరమైశ్వర్యశాలి పరమేశ్వరా, సర్వోత్కృష్టుడా, సమస్త విశ్వమును పాలించువాడా, సదా మా యందున్న వృత్రుని సంహరించి మమ్ములను సన్మార్గమున నడిపించుము. నీవు తప్ప మమ్ములను రక్షించువారెవ్వరూ లేరు. మేము నిన్నే శరణు వేడుకొనుచున్నాము.

వృత్రుడనగా మనిషి మనస్సులో దాగియున్న కామము, క్రోధము , మదము, మాత్సర్యము, లోభము, మోహము, అభిజాత్యములు ఇత్యాది అసుర (దుష్ట) గుణములని, అంతర్గత శత్రువులని గ్రహించవలెను.

**ఇన్ద్రో మహాం సిన్ధుమాశయానమ్ మాయావినం వృత్రమస్ఫురన్నిః। అరేజేతాం రోదసీ భియానే కనిక్రదతో వృష్ణో అస్యవజ్రాత్॥ (ఋగ్వేదము-02-11-09)**

మహదైశ్వర్యశాలి, అత్యంత శక్తిశాలియైన పరమేశ్వరుడు వజ్రము వంటి దృఢమైన, కఠినమైన, మార్చుటకు వీలులేనటువంటి నియమములతో విశ్వవ్యవస్థను రూపొందించాడు. సమస్త విశ్వము ఆయన భయముతోనే కంపించుచున్నది, ఆయన నియమముల యందే దృఢముగా ఉన్నది. అట్టి నియమములను ఉల్లఘించుటకు ప్రయత్నము చేయు వృత్రుని పరమేశ్వరుడు వజ్రము వంటి దృఢమైన, కఠినమైన శిక్షలతో తాడించుచున్నాడు.

కానీ ఈ ఉపమానములను సరిగ్గా అర్థము చేసుకొనక ఇన్ద్రుడు, వృత్రుడు, వజ్రాయుధము ఇత్యాది విషయములను వక్రీకరించి అవైదిక గ్రంథముల యందు ఎన్నో కట్టు కథలను కల్పించినారు. ఉదాహరణకు ఈ క్రింది కథను పరిశీలించండి. ఒకసారి ఇంద్రుని సభలో దేవతల గురువైన బృహస్పతికి అవమానం జరిగిందట. ఆ అవమానాన్ని తట్టుకోలేక బృహస్పతి ఇంద్రుడిని విడిచి వెళ్ళాడట. అప్పుడు ఇంద్రుడు త్వష్ట ప్రజాపతి కుమారుడు, బ్రహ్మజ్ఞాని అయిన 'విశ్వరూపుడు' అనే బ్రాహ్మణోత్తముడిని వేడుకొని గురువుగా పొందాడట. విశ్వరూపుని తల్లి అయిన 'రచన' అసురుల వంశానికి చెందినది. అసురులు విశ్వరూపుని వద్దకు వెళ్ళి, యజ్ఞాలలో హవిస్సులను ఇంద్రుడికి తెలియకుండా తమకు కూడా ఇవ్వమని కోరారట. తరతమ భేదాలు లేని విశ్వరూపుడు, రాక్షసులు కోరిన విధంగా ఆ హవిస్సులలో కొంతభాగం వారికి

ఇస్తుండేవాడట. కొద్దిరోజుల తరువాత ఇంద్రుడికి ఆ విషయం తెలిసి, యుక్తాయుక్త విచక్షణ మరచి విశ్వరూపుడిని సంహరించాడట. ఆ బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించు కోవడం కోసం ఇంద్రుడు తన పాపాన్ని నాలుగు భాగాలుగా చేసి భూమికి, స్త్రీలకు, నీటికి, వృక్షాలకు తలో పావుభాగం పంచాడట.

తన కుమారుడి సంహారం జరిగిందని తెలిసిన త్వష్ట ప్రజాపతి యజ్ఞాన్ని చేసి ఇంద్రుడిని సంహరించేందుకు వృత్రాసురుడు అనే రాక్షసుడిని సృష్టించాడట. ఆ వృత్రాసురుడు ఆకాశాన్ని చప్పరించి, గ్రహాలను నాకి, ఇంద్రుడు ఎక్కడ ఉన్నాడని గర్జిస్తు సర్వలోకాలను అల్లకల్లోలం చేస్తుండగా ఇంద్రుడికి, దేవతలకు ఏమి చేయాలో తోచక మహా విష్ణువుని సంప్రదించారట. మహావిష్ణువు తరుణోపాయంగా భూలోకములో ఉండే దధీచి మహర్షి వద్దకు వెళ్ళి ఆయన వెన్నెముక కోరి, విశ్వకర్మచే ఆ వెన్నెముకతో నూరు అంచులు కల వజ్రాయుధం చేయించి వృత్రాసురుడి సంహారం చెయ్యమని చెప్పాడట. ఈ తరుణోపాయం గ్రహించిన ఇంద్రుడు హుటాహుటిన భూలోకానికి వచ్చి దధీచి మహర్షి దగ్గరికి వెళ్ళి తనకు వచ్చిన కష్టాన్ని వివరించి ఆయన సహాయాన్ని కోరాడట. అప్పుడు దధీచి మహర్షి తాను ప్రాణత్యాగం చేయడానికి సిద్ధమేనని కాని భూలోకంలో ఉన్న నదులన్నింటిలో స్నానం చేసి ఆ పుణ్యమును సంపాదించుకున్న తర్వాత ప్రాణమును విడువగలనని చెప్పాడట. అప్పుడు ఇంద్రుడు భూలోకంలో ఉన్న నదులన్నింటి నీటిని నైమిశారణ్యమునకు తీసుకువచ్చి మహర్షిని స్నానమాచరించమని తద్వారా సమయము వృధా అవకుండా ఉండగలదని అర్థించాడట. అప్పుడు దధీచి మహర్షి ఆ నీటిలో స్నానమాచరించి, యోగము ద్వారా తన ప్రాణమును విడువగా, ఇంద్రుడు ఆయన వెన్నెముకతో విశ్వకర్మ ద్వారా వజ్రాయుధమును తయారు చేయించి వృత్రాసురుడిని సంహరించాడట.

ఇటువంటి కథలే కాక పరమేశ్వరుని దివ్యమైన నామములను కించపరచుచు, మనుషులను మోక్షపథము నుండి తప్పించి మార్గభ్రష్టులను చేసే మరెన్నో కథలు లెక్కకు మిక్కిలిగా అవైదిక గ్రంథముల యందు కల్పించబడినవి. కావున ఎల్లరూ జాగరూకులై, సత్యమును గ్రహించి ఇటువంటి అవైదిక గ్రంథముల మాయలో పడకుండా ఉండే మంచి బుద్ధిని ప్రసాదించమని పరమేశ్వరుడిని వేడుకొనవలెను.

✦

---

# సృష్టికర్తతో సంభాషణ

– స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్న ఇలియాస్

జవాబు:– నీ సమస్యలు, బాధలు, అనుభవాలు, ఇవన్నీ నీకు నీవే సృష్టించుకున్నవి, అని లోగడ నేను చెప్పాను. నీకు గుర్తుందా? నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడిని అని నువ్వు మనస్ఫూర్తిగా విశ్వసిస్తే, నా ఆరోగ్యం మంచిది కాదు అన్న విషయాన్ని పదే పదే పునశ్చరణ చేసుకోకుండా, నిజంగా ఆ విషయాన్ని విస్మరించగలిగితే – సంపూర్ణ ఆరోగ్యం నీ స్వంతమవుతుంది.. అదే నీ వాస్తవం, నీ సత్యం అవుతుంది. ఆ సత్యాన్ని నీవు అనుభవిస్తున్నకొద్దీ, అది నీలో పూర్తిగా బలపడిపోతుంది... నీ జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా గడిపే ఆస్కారం కలుగుతుంది... తద్వారా కలిగే అనుభవాల వలన నీలో కొత్త ఆశలు, ఆలోచనలు ఏర్పడతాయి....

నీ దేహం, బుద్ధి, ఆత్మ... ఈ మూడు త్రివేణీ సంగమం వంటివి అని చెబితే నీకు అర్థం అవుతుంది. నీవు నా సృష్టితానివి అన్న సత్యం నీకు ఇప్పటికైనా అవగతమైందనుకుంటాను. నీకు నాతో ఉన్న సంబంధం ఏమిటో – మనిద్దరి మధ్య ఉన్న బాంధవ్యం ఏమిటో చెప్పనా? ఎంతో కాలంగా నిన్ను ఈ ప్రశ్న వేధిస్తోంది కదా?

నీ దేహానికి, నీ బుద్ధితో, నీ ఆత్మతో ఉన్న సంబంధమే, నీ బుద్ధికీ, ఆత్మకీ, నాతో ఉన్న సంబంధం... మరోసారి ఈ వాక్యం చదువు... నింపాదిగా అర్థం చేసుకో...

ప్రశ్న:– అంటే – నువ్వు దేవుడివి, అదే సృష్టికర్తవు కావా?

జవాబు:– నేను సృష్టికర్తనే... నిన్ను సృష్టించిన సృష్టికర్తను... నేను దేవుడిని...

ప్రశ్న:– అంతా తికమకగా ఉంది. ఏమీ అర్థం కావడం లేదు... నీవు మాకు దేవుడివైతే నీకు మరొకరు దేవుడా?...

జవాబు:– పరమసత్యాన్ని గుర్తించానని అనుకుంటున్న నీ అవగాహనా సామర్థ్యం పరిమితమైనదేమోననే భావం నీకు కలగలేదు.. నీకు అర్థమైనదే పరమసత్యమని నీవు పొరబడుతున్నావు అని చెబుతున్నాను. నీవు 'దేవుడు' అని కల్పించుకున్నది మాత్రము దేవుడు కాదు అని గుర్తుచేస్తున్నాను. పరమసత్యం అన్నది నీ ఊహలకు, ఆలోచనలకు, అవగాహనకు అతీతమైనదని స్పష్టం చేస్తున్నాను. అనంతమైన ప్రేమలో అణువంత ప్రేమనే నేను

నీకు అందించాను. (ఎందుకంటే ఆ అనంతప్రేమని అనుభవించే శక్తి ప్రస్తుతం నీకు లేదు.)

ప్రశ్న:- ఆగాగు... ఇన్నాళ్ళూ నేను ఎవరితో మాట్లాడుతున్నాను? దేవుడితో కాదంటావా?

జవాబు:- చెబుతూనే ఉన్నానుకదా... 'సృష్టికర్త' అన్న పదానికి - ఆ భావానికి నీవు చెప్పుకునే భాష్యం మీద నా సమాధానం ఆధారపడి ఉంది. నిన్ను పుట్టించి, నీ జీవితాన్ని అనుక్షణం శాసిస్తున్నవాడు దేవుడు అని నీవు భావిస్తుంటే - నిశ్చయంగా నేను దేవుడినే, సృష్టికర్తనే... ఇన్నాళ్ళుగా సాగింది సృష్టికర్తతో నీ సంభాషణే !! రసవత్తరమైన సంభాషణ, కదూ?

ప్రశ్న:- రసవత్తరమో, కాదో, దేవుడెరుగు ! నేను నిజమైన దేవుడితో మాట్లాడుతున్నాను అనుకున్నాను, ఆ దేవుడే స్వయంగా వచ్చి నా సందేహాలు తీరుస్తున్నాడు అనుకున్నాను. అది నిజం కాదన్న మాట.

జవాబు:- అది నిజం ! నిజంగా నిజం !! నీ సృష్టికర్తతోనే నువ్వు మాట్లాడుతున్నది !!!

ప్రశ్న:- అంతా అయోమయం !!

జవాబు:- ఆలోచించు ! మరోసారి వివరిస్తాను !

**- నీల్ డోనాల్డ్ వాల్ష్ - ఆంగ్ల రచన**

**- "కన్వర్ సేషన్స్ విత్ గాడ్"**

**- సశేషము** ✧

---

మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ బ్రహ్మధర్మ ఆచార్యులు. ఆయన ఉన్నతమైన విలువలు, ఉత్తమమైన ఆధ్యాత్మిక భావనలు కలిగిన మహనీయులు. భగవంతుని తత్వములను, నియమములను చక్కగా అర్థము చేసుకొని ఆచరించిన పరమయోగీంద్రులు. శ్రీ దేవేంద్రనాథ్ రచించిన అమూల్యమైన గ్రంథరాజము "బ్రాహ్మధర్మము". దీనిలో దాదాపుగా మూడు వందల వేద, ఉపనిషత్ మంత్రములు గలవు. ప్రథమ ఖండములోని పదునాలుగు అధ్యాయములు ఆధ్యాత్మిక విషయములను తెలుపగా, చివరి రెండు అధ్యాయములు నైతిక విలువల గురించి తెలుపును. ధర్మజీవనము యొక్క ప్రాముఖ్యతను ప్రశంసించుచు, ధర్మజీవనమును ఎన్నడు పరిత్యజించరాదని హెచ్చరించును. ధర్మమొక్కటే ఎప్పటికి విడువని ఆత్మబంధువని కావున మనిషి తనకు తాను సహాయము చేసుకొనుట కొరకు మరియు పరులను ఉద్ధరించుట కొరకు ధర్మమును ఆచరింపవలెనని ప్రబోధించును. ఈ గ్రంథము యొక్క తెలుగు అనువాదమును ప్రచురించుచున్నాము.

# బ్రాహ్మధర్మము

## ప్రథమ ఖండము - రెండవ అధ్యాయము

**- మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్**

**గత సంచిక తరువాయి భాగం....**

**1. మూలము (శ్లోకము:)**

**తద్వా ఏతదక్షం గార్గ్యదృష్టందష్ట్రశ్రుతం శ్రోత్ర**
**మతం మంత్రవిజ్ఞాతం విజ్ఞాత్రే తస్మిన్నుఖల్వక్షరే**
**గార్గ్యాకాశ ఓతశ్చప్రోతశ్చ. 11**

**(బృహ-3. అ-8. బ్రా - 11. వా.)**

**పదార్థము:** హేగార్గి = ఓ గార్గీ, ఏతదక్షం = నాశరహితుడు అదృష్టం = కన్నులతో ఆయనను చూడలేము, ద్రష్టు = తాను సమస్త విశ్వమును చూడగలవాడు, అశ్రుతం = చెవులతో ఆయనను వినలేము, శ్రోతృ = తాను సమస్తమును వినగలవాడు, అమతం = మనిషి యొక్క ఆలోచనలకు, ఊహలకు అందనివాడు, మన్తృ = సమస్త విశ్వ కార్యములను తన సంకల్పము చేతనే చేయువాడు, అవిజ్ఞాతం = బుద్ధికి అందని వాడు, విజ్ఞాతృ = బుద్ధిని ఇచ్చేవాడు, ఏతస్మి అక్షరే = ఇట్టి అక్షరుని యందు, ఆకాశ: = ఆకాశము, ఓతశ్చప్రోతశ్చ = వస్త్రములో దారపు ప్రోగుల వలె సృష్టిలో సూక్ష్మాతి సూక్ష్మమైన పదార్థములను సైతం పరమేశ్వరుడు సృష్టించెను. (ఇది అలంకారిక వర్ణన)

**తాత్పర్యము:** ఓగార్గీ! నాశరహితుడైన పరమేశ్వరుడిని ఎవ్వరు చూడలేరు. కాని ఆయన సమస్తమును చూచును. ఎవ్వరును ఆయనను వినలేరు. కాని ఆయన సకలమును వినును. ఎవ్వరును ఆయనను గూర్చి పూర్తిగా ఆలోచించి తెలుసుకోలేరు, ఊహించలేరు. కాని పరమేశ్వరుడు సమస్తమును తెలుసుకొనగలుగును, దేనినైనా ఆయన ఒక్కడే చేయగలుగును. ఆయన ఇచ్ఛ ప్రకారమే సమస్త కార్యములు జరుగుచున్నవి.

ఓత: ప్రోతశ్చ అనేది ఒక అలంకారిక వర్ణన అనే విషయం గ్రహించవలెను. వస్త్రములో ఉండే దారపు పోగు ఎంతో సూక్ష్మముగా ఉంటుంది. వివిధ రకముల, వర్ణముల దారపు పోగులను ఒక నిర్దిష్టమైన పద్ధతిలో ఓపికగా నేయటం వలన దృఢమైన, అందమైన వస్త్రము తయారవుతుంది. అదే విధముగా సృష్టిలోని అత్యంత సూక్ష్మాతి సూక్ష్మమైన పదార్థములను కూడా అత్యంత జాగ్రత్తగా అందంగా, దృఢంగా పరమేశ్వరుడు సృష్టించాడు. నక్షత్ర గ్రహమండలాలు, భూమ్యాకాశాలు సృష్టిలోని సమస్తము

కూడా పరమేశ్వరుని చేతనే సృజించబడి ఆయన అమర్చిన పద్ధతిలోనే ఉంటున్నవని ఈ శ్లోకములో వివరించుచున్నారు.

వ్యాఖ్యానము: పరమేశ్వరుడే మనిషికి దర్శనము, శ్రవణము, మననము మొదలైన వాటన్నింటిని ప్రసాదించెను. అట్టి వాటి ద్వారా మనిషి తెలుసుకునేవన్నీ పరమేశ్వరుని జ్ఞానపు పరిధిలోనే ఉండును. సమస్త విశ్వము ఆయన పైనే ఆధారపడి ఉన్నది. ఆయన అనుగ్రహము వలననే మనిషి చూడగలుగుతున్నాడు, వినగలుగుతున్నాడు, ఆలోచించ గలుగుతున్నాడు. కానీ ఈ విషయమును అర్థం చేసుకోలేని వారు తమ చూపుకు, వినికిడికి అందే పదార్థములలో పరమేశ్వరుడిని ఆపాదించి, అవే భగవంతుడని ఆరాధించుచున్నారు. తమ ఆలోచనలతో, ఊహలతో తయారు చేసుకున్న వాటినే అర్చించుచున్నారు. కానీ వేదములో, ఉపనిషత్తులలో చాలా స్పష్టంగా పరమేశ్వరుడిని మనిషి తన చూపు ద్వారా, వినికిడి శక్తి ద్వారా, ఆలోచనల ద్వారా, ఊహల ద్వారా ఎప్పటికి పొందలేడని స్పష్టంగా చెప్పారు.

వివరణ: గార్గి ప్రశ్నకు సమాధానముగా యాజ్ఞవల్క్యుల వారు చేసిన ప్రసంగములో ఇది చివరి వాక్యము. ఓత: ప్రోతశ్చ అనే అలంకారిక వర్ణనను ఈ శ్లోకమునందు ఉపయోగించారు. వస్త్రములో వివిధ రకముల, రంగురంగుల దారములు ఒక నిర్దిష్ట పద్ధతిలో నేయబడతాయి. అవి వస్త్రానికి అందాన్ని మరియు దృఢత్వాన్ని ఇస్తాయి. అదే విధముగా ఈ సమస్త సృష్టిని పరమేశ్వరుడు అత్యంత సూక్ష్మాతి సూక్ష్మమైన పదార్థముల నుండి మహత్తు వరకు కూడా చక్కటి ప్రణాళికతో, నియమబద్ధముగా, దృఢముగా రచించాడు. ఈ సృష్టి యొక్క అందమును వర్ణించటం ఎవరి తరము కాదు. సమస్త విశ్వము యొక్క సృజన చేసి, పోషించుచు, నడిపించుచున్న పరమేశ్వరుడిని ఎవరు కూడా తమ కంటి ద్వారా కాని, చెవుల ద్వారా కానీ, తమ ఆలోచనలు, ఊహల ద్వారా కానీ పూర్తిగా ఎప్పటికి తెలుసుకోలేరని యాజ్ఞవల్క్యుల వారు సభాముఖముగా ప్రకటించారు. ఈ విధముగా పరమేశ్వరుడిని పూర్తిగా ఎప్పటికి తెలుసుకోలేమని అర్థము చేసుకోవటమే బ్రహ్మజ్ఞానమునకు తొలి మెట్టని ఉద్ఘాటించారు. ఈ సత్యములను గ్రహించిన మానవులెల్లరు సృష్టితములను పరమేశ్వరుడికి ఆపాదించుట, వాటిని భగవంతుడిగా భావించి ఆరాధించుట చేయరాదని బోధించారు.

ఈ సమాధానము విన్న తరువాత గార్గి యాజ్ఞవల్క్యుల వారు మహా బ్రహ్మజ్ఞాని అని, సభలో ఇంకెవరు ఆయనను ప్రశ్నించనవసరం లేదని, అందరు ఆయన బోధనలను గౌరవించాలని చెప్పారు. - సశేషం ✧

---

శ్రీ స్వామి దయానంద సరస్వతి వేదవేదాంగ పండితులు. ఆయన బాల్యమునందే తన జన్మను ఏ విధంగా సార్థకము చేసుకొనవలెను అనే విషయము గురించి పరిపరి విధములుగా ఆలోచిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఆయన అనేక గ్రంథములను అధ్యయనం చేసి తుదకు వేదములే సత్యములని, మార్గదర్శకములని తెలుసుకొన్నారు. వేదములను అభ్యసించవలెననే అభిలాషతో ఎన్నో కష్టనష్టములకు ఓర్చి, ఎన్నో ప్రదేశములు సంచరించి వేదములు మరియు వేదాంగముల యందు చక్కటి పాండిత్యమును సొంతం చేసుకున్నారు. వేదాంగములకు చక్కటి వివరణను 16 భాగాలలో సమగ్రంగా రచించారు. ప్రజలలోని మూఢనమ్మకములను, వేదముల పట్ల, భగవంతుని పట్ల ఉన్న అపోహలను తొలగించుచు, వైదిక ధర్మమును, వేదములను బోధించుచు తన జీవన పర్యంతము అనేక ప్రాంతములలో సంచరించారు. ఈ క్రమములో ఆయన 60 కి పైగా పుస్తకాలను రచించారు. ఋగ్, యజుర్వేదములకు భాష్యభూమికలు రచించారు. ఆయన రచనలలో ప్రముఖమైన సత్యార్థప్రకాశములోని ఈ క్రింది వ్యాసంలో కొందరు స్వార్థపరులు తమ ప్రయోజనముల కోసం కల్పించిన అనేక అనైతికమైన, జుగుప్సాకరమైన ఆచారములను ఖండించారు. ఇటువంటి ఆచారములను పాటించుట వలన మనిషి దోషములు, పాపములు నశించవని వివరించారు. వేదములలో తెలుపబడినవి మరియు కొంచెం ఆలోచిస్తే ఎవరికైనా తప్పనిపించే విషయములను, దోషములను అసలు దోషములే కావని చేసే మోసపూరిత బోధనలను, వాటి వెనుక ఉన్న కుట్రలను బయట పెట్టారు. ఇకనైనా అందరు వేదములను అనుసరించి జీవిస్తు తమ జన్మలను సార్థకము చేసుకోమని, ఆనందముగా ఉండమని పిలుపునిచ్చారు.

# మూర్తిపూజ

**సత్యార్థ ప్రకాశము, ఏకాదశ సముల్లాసము**
**- స్వామి దయానంద సరస్వతి**

**గత సంచిక తరువాయి భాగం....**

ఈ క్రింద తెలుపబడిన మంత్రములను కూడా కల్పించారు. వాటి మధ్య కూడా భేదములను కనబరచినారు. ఎట్లనగా:-

**శ్రీకృష్ణ: శరణం మమ॥ క్లీం కృష్ణాయ గోపీ జనవల్ల భాయ స్వాహా॥ గోపాల సహస్రనామము.**

**పద్మపు-ఉత్తరఖండము అ.7.2.122॥**

పై రెండు మంత్రములు సాధారణమైనవి కాని ఈ క్రింది మంత్రము బ్రహ్మ సంబంధమును, సమర్పణమును

చేయించునదట:-

**శ్రీకృష్ణ: శరణం మమ సహస్ర పరివత్సరమితకాలజాత కృష్ణవియోగజనిత తాపక్లేశానంత తిరోభావోహం భగవతే కృష్ణాయ దేహేంద్రియ-ప్రాణాంత: కరణ తద్ధర్మాంశ్చ దారాగార పుత్రాప్త విత్తేహ పరాణ్యాత్మనా సహ సమర్పయామి దాసోఽహం కృష్ణ! తవాస్మి॥**

ఈ మంత్రమును ఉపదేశించి శిష్యులచేత, శిష్యురాండ్రచేత సమర్పణమును చేయించుచున్నారు. "క్లీం కృష్ణాయేతి'' ఇందలి 'క్లీం' అనునది తంత్ర గ్రంథములలోనిది. దీనిని బట్టి ఈ వల్లభ మతము కూడ వామమార్గులకు సంబంధించినదే అని బోధపడుచున్నది. ఇందుచేతనే గోసాయిలు విశేషించి స్త్రీ సంగమము చేయుచున్నారు. "గోపి జనవల్లభాయ" కృష్ణుడు గోపికలకే ప్రియుడై యుండెనా? తక్కిన వారికి ప్రియుడైయుండలేదా? స్త్రైణుడు (స్త్రీ స్వభావుడు) స్త్రీభోగమునందు లోలుడుగా ఉండువాడె స్త్రీలకు ప్రియుడగుచున్నాడు. ఏమి, కృష్ణుడు అట్లే ఉండెనా? మంత్రములో "సహస్ర పరివత్సరేతి" అని కలదు. ఈ సహస్ర వర్షముల గణన వ్యర్థమే. ఏలయనగా వల్లభుడు కాని, అతని శిష్యులుకాని సర్వజ్ఞులు కారుగద. కృష్ణుని వియోగమై వేయిసంవత్సరములే అయినవా యేమి! సరి! ఈ వల్లభ మతము, వల్లభుడు పుట్టక ముందు వరకు కృష్ణుడు తన దైవీజీవులను ఉద్ధరించుటకు ఎందుకు రాలేదు? వీరి మంత్రము నందు వాడిన తాపము, క్లేశము అను రెండు పదములు పర్యాయవాచక శబ్దములు. కావున వీనిలో ఒక్కటి మాత్రమే గ్రహింపవలెను. ఈ రెండింటిని ఉపయోగించుట దోషమని ఈ మంత్రము రాసిన వానికి తెలియదు. అట్లే "అనంత" శబ్దమును పఠించుట కూడ వ్యర్థమే, ఎలా అనగా అనంత శబ్దమును ఉపయోగించినపుడు "సహస్ర" శబ్దమును ఉపయోగింపగూడదు. మరి సమస్ర శబ్దమునే ఉపయోగించిన అనంత శబ్దపాఠము సర్వథా నిరర్థకమగును. అనంతకాలమునుండి తిరోహితుడై - ఆచ్ఛాదితుడై ఉన్న వాని ముక్తికొరకు వల్లభుడు పుట్టుట కూడ వ్యర్థమే అగును. ఏలయనగా అనంతకాలమునకు అంతముండదు. ఇవన్నియు అట్లుండగా దేహేంద్రియములను, ప్రాణాంత: కరణములను, వాని ధర్మమును, పత్నిని, స్థానమును, పుత్రులను, ప్రాప్తధనమును కృష్ణునకు ఏల అర్పణ చేయవలెను? ఏలయన కృష్ణుడు పూర్ణకాముడగుట వలన ఒకరి దేహాదులను కోరజాలడు. ఇంతేకాక దేహాదుల అర్పణ చేయుట జరుగదు. నఖ శిఖాగ్ర పర్యంతము దేహమున బడును. కావున మలమూత్రము మున్నగు మంచి, చెడ్డ వస్తువులన్నియూ ఎట్లు అర్పణ చేయబడగలవు?

పాపపుణ్యరూప కర్మములు ఉండును. వాటిని కృష్ణునికి అర్పించిన ఎడల వాని ఫలములను కూడ కృష్ణుడే అనుభవింపవలసి వచ్చును కదా! అనగా కృష్ణునికి అర్పించమని అతని పేరు చెప్పి, సమర్పణము తమకొరకు చేయించుకొనుచున్నారు. మరి దేహమున గల మలమూత్రాదులు కూడ గోసాయిగారికి అర్పింపబడుట లేదెందులకు; ఏమి తియ్యని పదార్థములను గుటుక్కున మ్రింగుచు, చేదుగల వానిని దప్పున ఉమ్మి వేయుటయా ఈ గోసాయిల పని? అర్పణ కూడా గోసాయులకే చేయవలెను కాని ఇతర మతస్థులకు కాదని కూడ వ్రాయబడి ఉన్నది. ఇవన్నియు స్వార్థముతో కూడినట్టి, పరులధనమును అపహరించునట్టి, వేదోక్త ధర్మమును నశింప చేయునట్టి పన్నుగడలే అనవచ్చును. ఈ వల్లభుని మాయోపాయములు గమనింపుడు:-

**శ్రావణస్యామలే పక్షే । ఏకాదశ్యాం మహానిశి ।**
**సాక్షాద్భగవతా ప్రోక్తం । తదక్షరశ ఉచ్యతే ॥1॥**

ఇత్యాది శ్లోకములు గోసాయిల 'సిద్ధాంతరహస్యము' మున్నగు గ్రంథములలో వ్రాయబడియున్నవి. ఇదియే గోసాయిల మతమందలి మూలతత్త్వము. శ్రీ కృష్ణులు పరలోకవాసులై ఇంచుమించు ఐదువేల సంవత్సరములైనవి కదా! వారు వల్లభునితో శ్రావణమాసమున అర్ధరాత్రి ఎలా కలిసిరని వీరిని అడుగవలెను.

**బ్రహ్మ సంబంధకరణా త్సర్వేషాం దేహజీవయో:।**
**సర్వదోషనివృత్తిర్హి । దోషా: పంచవిధా: స్మృతా: ॥2॥**

గోసాయికి శిష్యుడై సమస్త పదార్థములను ఎవడు అతనికి సమర్పించునో వాని శరీర సంబంధమైన, ఆత్మ సంబంధమైన సమస్త దోషములు దూరమగును. ఈ విధముగా చెప్పుట మూర్ఖులను మోసపుచ్చి వారిని తన మతములో చేర్చుకొనుటకు వల్లభుడు పన్నిన పన్నుగడయే. సరే గోసాయిల శిష్యుల, శిష్యురాళ్ళ సమస్త దోషములు దూరమైనచో, వారు రోగముల చేత, దారిద్ర్యము చేత ఎందుకు పీడితులగుచున్నారు?

ఇక ఆదోషములు ఐదు విధములుగా ఉన్నవి.

**సహజా దేశకాలోత్థా । లోకవేదనిరూపితా:।**
**సంయోగజా: స్పర్శజాశ్చ । న మంతవ్యా: కదాచన ॥3॥**

ఒకటవది:- సహజ దోషములు - స్వాభావికములు. ఇవి కామక్రోధాల వలన పుట్టునవి.

రెండవది:- ఒకానొక దేశమునందో కాలమునందో

చేయబడిన నానావిధములైన పాపములు.

మూడవది:- లోకములో చెప్పబడు భక్ష్యాభక్ష్యముల వలన గలుగునవి, వేదములయందు దోషములుగా చెప్పబడిన మిథ్యాభాషము మొదలగునవి.

నాల్గవది:- దుస్సంగము అనగా దొంగతనము, వ్యభిచారము, తల్లి, తోబుట్టువు, కుమార్తె, కోడలు, గురుపత్ని మొదలగువారితో సంయోగించుట మొదలగు వాని వలన గలుగు దోషములు.

ఐదవది:- స్పర్శజములు. స్పృశింప కూడని వానిని స్పృశించుట వలన గలుగునవి. ఈ పంచవిధ దోషములను గోసాయిలు అంగీకరింప కూడదు. అనగా వారు వారి ఇష్టానుసారము ప్రవర్తింపవచ్చునని భావము.

**అన్యథా సర్వదోషాణాం । న నివృతి: కథంచన ।**
**అసమర్పిత వస్తూనాం । తస్మాద్వర్జనమాచరేత్ ॥4॥**

దోషములు తొలగిపోవుటకు గోసాయి మతము తప్ప వేరొక మతమేదీ లేదు. కావున గోసాయులకు సమర్పింబడని పదార్థములు వారి శిష్యులెంతమాత్రము అనుభవించ కూడదు. ఇందుకే వీరి శిష్యులు తమ భార్యలను, బిడ్డలను, కోడండ్రను, ధనాది పదార్థములను కూడా వారికి సమర్పించుచున్నారు. గోసాయిగారి చరణసేవలో సమర్పించబడనంతవరకు భర్త తన భార్యను తాకరాదట. ఇది వారి సమర్పణ నియమము.

**నివేదిభి: సమర్ప్యైవ । సర్వం కుర్యాదితి స్థితి:।**
**న మతం దేవదేవస్య । స్వామిభుక్తి సమర్పణమ్ ॥5॥**

ఈ గోసాయిల శిష్యులు తమ పదార్థములన్నింటిని సమర్పణము చేసిన తర్వాతనే భోగింపవలెను. ఏలయనగా తాము ముందుగా భోగించినచో అవి సమర్పణకు పనికిరావు.

**తస్మాదదౌ సర్వకార్యే । సర్వవస్తు సమర్పణమ్ ।**
**దత్తాపహారవచనం । తథా చ సకలమ్ హరే: ॥6॥**

కాబట్టి ఇతర కార్యములన్ని వదలి ముందు తమ పదార్థములను సమర్పణ చేయవలయును. మొదట గోసాయిగారికి భార్యాదులను సమర్పించి పిమ్మట తాము స్వీకరింపవలెను. అట్లే హరికి సంపూర్ణ పదార్థములను సమర్పించి పిదప తాము పుచ్చుకొనవలెను.

**నగ్రాహ్యమితి వాక్యం హి । భిన్నమార్గపరం మతమ్ ।**
**సేవాకానాం యథా లోకే । వ్యవహార: ప్రసిధ్యతి ॥7॥**

గోసాయిల శిష్యులు, శిష్యురాండ్రు తమ మతముకాక ఇతర మార్గమును బోధించు మాటలను గూడ వినరాదు, గ్రహింప రాదు. ఇదే వారి శిష్యుల ప్రసిద్ధిలోనున్న వ్యవహారరీతి.

**తథా కార్యం సమర్ప్యైవ । సర్వేషాం బ్రహ్మతా తత: ।**
**గంగాత్వే గుణదోషాణాం । గుణదోషాది వర్ణనమ్ ॥8॥**

**గోసాయిల సిద్ధాంత రహస్యము ॥**

ఇక ఇలాగే అన్ని వస్తువులను సమర్పించి వాని అన్నింటి యందు బ్రహ్మను భావింపవలెను. తరువాత 'గంగలో అన్యజలములు కలిసి గంగ రూపమును పొందునట్లే' తమ మతములో గుణములు, తక్కిన మతములందు దోషములు గలవని నమ్మి తమ మతమందలి గుణములనే వర్ణించుచుండవలెను.

ఇప్పుడు చూచితిరా! తమ ప్రయోజనమును సిద్ధించుకొనుటలో ఈ గోసాయిల మతము ఇతర మతములకంటె మించియున్నదని అనవచ్చును కదా. బళా బ్రహ్మలక్షణము ఒక్కటి కూడా మీరు ఎరుగరే! మరి శిష్యులకు, శిష్యురాండ్రకు బ్రహ్మ సంబంధము మీరెట్లు కలిగింప గలుగుదురు? అని ఈ గోసాయిలను ఎవరైన అడుగవలెను. మేమే బ్రహ్మలము, మాతో సంబంధము కలిగియుండుట వలన బ్రహ్మసంబంధము కలుగుచున్నది అని అన్నచో మీ యందు బ్రహ్మగుణకర్మ స్వభావములలో ఒక్కటికూడా లేదు కదా. కేవల భోగవిలాసముల కొరకు మీ అంతట మీరు బ్రహ్మలై యున్నారా? అని అడుగవలెను. సరే, మీరు శిష్యులను, శిష్యురాండ్రను సమర్పితము చేసికొని శుద్ధిచేయుచున్నారు. కాని మీరు, మీ భార్యలు, బిడ్డలు, కోడండ్రు మొదలగువారు సమర్పితులు కాలేదు. కావున అశుద్ధములై యున్నారా? మరి మీరు సమర్పితము కాని వస్తువులను అశుద్ధములని చెప్పుచున్నారు గదా! అట్టి వారినుండే ఉత్పన్నులైన మీరు అశుద్ధులు ఎందుకు కారు? కావున మీరు, మీ భార్య, బిడ్డలు, కోడండ్రు మొదలగువారు అన్యమతస్థులకు సమర్పించబడుచుండ వలెను. అట్లు కూడదని చెప్పినచో, మీరు అన్య స్త్రీ, పురుష, ధనాది పదార్థములను కూడ సమర్పింపచేయుట, చేయించుట మానండి. ఇప్పటి వరకు జరిగినదేమో జరిగినది; కాని ఇకనైన మీ మిథ్యా పాషండాది దురాచారములను వదలండి. మరి చక్కని ఈశ్వరోక్తమగు వేద విహిత మార్గమును అవలంబించి ఈ మానవజన్మమును సార్థకము చేసికొని, ధర్మార్థ కామమోక్షములను నాలుగు ఫలములను పొంది, మీరు ఆనందమును అనుభవించండి.

**- సశేషం ✦**

# ఆంధ్ర బ్రహ్మ సమాజము 80 వ వార్షిక సమ్మేళనము 24, 25 మార్చి 2018, హైదరాబాద్ - అధ్యక్షోపన్యాసం

- చల్లా కేశవచంద్

**ఓమ్ ఏకమేవాద్వితీయమ్ బ్రహ్మం సన్నామ రూప వివర్జితం ఋతం సత్యం పరబ్రహ్మం ఈశ్వరం లోక పాలకమ్!**

ఈ సమస్త విశ్వాన్ని, ఎన్నో లక్షల జీవరాసులను సృష్టించి పోషించుచున్న ఏకమేవాద్వితీయుడు, నామ రూపరహితుడు, సత్య స్వరూపుడు, లోక పాలకుడు అయిన పరబ్రహ్మకు నమస్కారం.

ఆంధ్ర బ్రహ్మసమాజ 80వ వార్షిక సమ్మేళనముకు ముఖ్య అతిథి, మాననీయుడు, ప్రఖ్యాత వైద్య నిపుణులు, ఉత్తమ మానవతావాది, భక్తాగ్రగణ్యుడు, బ్రహ్మ సమాజ కుటుంబీకుడు డా॥ కామరాజు సుగుణ రత్నాకర్ గారికి, వేదికనలంకరించిన పెద్దలకు, బ్రహ్మ సమాజ సభ్యులకు, వారి కుటుంబీకులకు, మిత్రులకు, సన్నిహితులకు అందరికి హృదయ పూర్వక స్వాగతం! నమస్కారం!

మనమందరం ఈ ప్రఖ్యాత హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజ మందిరంలో సమ్మేళనం సందర్భంగా కలుసుకోవడం ఎంతో ఆనందదాయకం, 2011 సం॥లో ఇక్కడ వార్షికోత్సవం జరిగింది. తిరిగి 6 సం॥ల తర్వాత హైదరాబాద్ సమాజం ఆతిధ్యం ఇస్తున్నది. డా॥ కిషన్ ప్రసాద్, వెల్లింకర్, మాది భాగ్యరెడ్డి వర్మ మొదలైన బ్రహ్మ సమాజ ప్రముఖుల ఆధ్వర్యంలో ఈ సుందర మందిర నిర్మాణం 1925 సం॥ లో జరిగి 93 సంవత్సరములు పూర్తి చేసుకుంది.

సర్వ శ్రీ నిత్యానంద్, డా॥ మాణిక్ చందర్, ఈశ్వర మల్లయ్య, దాకారపు అప్పారావు, బి.గంగారామ్, ఆర్.సి. భట్నాగర్, పి. సీతారామబ్రహ్మం, తల్లాప్రగడ ప్రకాశ రాయుడు, డా॥ జి.లక్ష్మిపతి, జి. రామకృష్ణ, ఆర్.సి. గురు మూర్తి, శ్రీమతి బి.జి. శకుంతల మొదలైన ఎంతో మంది బ్రాహ్మోలు ఈ సమాజాన్ని వృద్ధిపరచి, పరిపుష్టి చేశారు. ఇటీవల ఈ మందిర మరమ్మతులు, సుందరీకరణ అత్యధిక వ్యయంతో జరిగింది. దీనికి ఆచార్యులు శ్రీ బందా రవిశంకర్, వారి మిత్రుల వితరణ దోహదం. వారందరికి హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు. గుత్తేదారు శ్రీ మనోజ్ గ్రోవర్ ఈ సుందరీకరణను ఎంతో నిబద్ధతతో పూర్తి చేశారు. సర్వ శ్రీ మదన్‌మోహన్, అజయ్ గౌతమ్, శ్రీమతి రేణుక, శ్రీమతి రాజనందిని వారి కుటుంబ సభ్యులు నేను ఈ పనులను సక్రమంగా, సకాలంలో పూర్తి చేయుటకు ఎంతో సహకరించారు, అందులకు అందరికి కృతజ్ఞతలు.

**"ధర్మసాధని" పత్రిక:**

1914 సం॥లో స్థాపింపబడిన 'ధర్మసాధని' మాస పత్రిక 1964 లో మూత పడినది. దీనిని తిరిగి 1997 సం॥ లో డా॥ జి. లక్ష్మిపతి గారు పునరుద్ధరించినారు. ఆచార్య పి. సీతారామ బ్రహ్మం గారి గౌరవ సంపాదకత్వంలో త్రైమాసిక పత్రికగా ఎంతో ఉన్నతమైన వ్యాసములతో అభివృద్ధి చెందింది. వారిరువురి కాలధర్మం తర్వాత డా॥ జ్యోత్స్న ఇలియాస్ గారు సంపాదకత్వం వహించి 2014 వరకు, చక్కగా నడిపించినారు. అప్పటి నుంచి శ్రీ బందా రవిశంకర్ నేతృత్వంతో ఇది ద్వైమాసిక పత్రికగా రూపాంతరం చెంది బహుముఖ వ్యాప్తి జరిగింది. 800 ప్రతులనుంచి 1200 ప్రతులు ప్రచురింపబడుచున్నవి. బ్రహ్మధర్మ వ్యాప్తికి ఈ పత్రిక ఎంతో దోహదం చేస్తున్నది. అందులకు శ్రీ రవిశంకర్, శ్రీమతి మధుబిందు, వారి బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాను.

**పుస్తక ప్రచురణ:**

ఆంధ్ర బ్రహ్మ సమాజ పక్షమున ఎన్నో మంచి పుస్తకములను ప్రచురించడం జరిగింది. ఈ మధ్యకాలంలో ఎక్కువ ప్రచురణ జరుగలేదు. ఈ సంవత్సరం రెండు పుస్తకముల ప్రచురణ జరిగింది. ప్రముఖ బ్రహ్మసమాజ ఆచార్యులు శ్రీ దాకారపు అప్పారావు 1980లో "అఖిల భారత బ్రహ్మసమాజ చరిత్ర" అనే అద్భుత గ్రంథమును రచించి ప్రచురించారు. భారతదేశంలోని అన్ని బ్రహ్మ సమాజములు, నాయకులు, కార్యకర్తల సంగ్రహచరిత్ర దీనిలో నిక్షిప్తం చేయబడింది. సమాచార వ్యవస్థ సరిగాలేని రోజులలో ఎంతో శ్రమకోర్చి విలువైన సమాచారాన్ని సేకరించి ఆయన బ్రహ్మసమాజమునకు ఎనలేని సేవలందించారు. తిరిగి 36 సం॥ల తర్వాత వారి కుమార్తె శ్రీమతి సుజాతసాగర్ దీక్షతో ఈ సమాచారాన్ని ఈతరం వారికి అందించాలనే సదుద్దేశంతో పుస్తక పునర్ముద్రణ జరిగింది. అందులకు శ్రీమతి సుజాత గారికి హృదయ పూర్వక అభినందనలు. "బ్రహ్మగీతాంజలి" ఒక అద్భుత గేయ సంకలనం దీనిని పునర్ముద్రించడమైనది. దీనిలో కొన్ని వేద, ఉపనిషత్ మంత్రముల తాత్పర్యమును శ్రీ రవిశంకర్ విస్తృత పరిచారు, వారికి కృతజ్ఞతలు. ఈ పుస్తక పునర్ముద్రణకు "ఆంధ్రబ్రహ్మ బంధునిధి" వారు సహాయం

చేశారు, వారికి మన: పూర్వక కృతజ్ఞతలు.

**సంస్మరణ:**

గత సమావేశం తర్వాత బ్రహ్మసమాజ సీనియర్ నాయకులు అయిదుగురు కాలధర్మం చెందారు. శ్రీమతి ఐ. శేషారత్నం, డా॥ తెలికచెర్ల రాజ్యలక్ష్మి శశిభూషణ్ శ్రీమతి జనమంచి జాహ్నవి, శ్రీమతి పంతగడ శేషమ్మ మరియు శ్రీ ప్రత్తి శేషయ్యగారు బ్రహ్మసమాజమునకు, బ్రహ్మధర్మ వ్యాప్తికి వీరు చేసిన సేవలు అమోఘం. వీరి మృతితో ఒక తరానికి చెందిన ప్రముఖులను పూర్తిగా కోల్పోయాం. వీరి సంస్మరణ, నివాళికి ప్రత్యేక కార్యక్రమమం ఏర్పాటు చేసాము.

**బ్రహ్మధర్మం:**

వైదిక యుగంలో ఆర్షఋషులు సృష్టిక్రమాన్ని, ఈశ్వర తత్వాన్ని పరిశోధించి పరమసత్యమైన పరబ్రహ్మను తెలుసుకున్నారు. తాము తెలుసుకున్న పరబ్రహ్మ స్వరూపం గురించి ప్రపంచ ప్రజలందరికి వివరించారు. బహు దేవతారాధన ప్రబలమై, మత జీవితాన్నేకాక సాంఘిక జీవితాన్ని కూడ అడ్డదారి పట్టించిన వేళ ఏకేశ్వర విశ్వాసంతో, మత సంస్కరణలతో కొంత చైతన్యం, కొంత సంఘర్షణ హిందూమతానికి కలిగింది. అప్పటినుంచే ఆస్తిక్యం సువిశాలమై సంపూర్ణ భక్తి భావం వ్యక్తం అయినది.

విశ్వవ్యాప్తంగా ఎంతో మంది ప్రవక్తలు మానవ కళ్యాణం కోసం ఆస్తిక్యాన్ని పెంపొందించారు. వీరంతా వివిధ ప్రమాణాలతో ఒకే పరమ సత్యాన్ని, ఒకే పరమార్థాన్ని బోధించారు. వివిధ రూపాలతో ఒకే జ్యోతిని వెలిగించారు. “ఏకం సత్ - విప్రా బహుధా వదంతి”

నవయుగారంభ వేళ శ్రీ రాజారామ్ మోహన్ రాయ్ వీరందరకు ఆధ్యాత్మిక వారసుడై ఆ మహా సత్యాలనే ముక్త కంఠంతో విశ్వానికి వినిపించారు. అన్ని మతాలతో, అన్ని సంఘములలో “ఒకే పరమేశ్వరుడు, ఒక్క సత్యం, ఒక్క ధర్మం” మాత్రమే ప్రధానసూత్రమని నిరూపించారు. ఆయనకు పూర్వం అన్ని మతాలవారు ఈశ్వరారాధనను ప్రబోధించినా, ఈశ్వర విశ్వాసాన్ని “తమ” ధర్మంలోనే చూశారు. అట్టి పరిమిత స్థితి నుంచి కేవలం హిందూ మతాన్నే కాకుండా, సర్వప్రపంచమును తన పరిశుద్ధాస్తిక ప్రబోధంతో ఉన్నతం, విశాలం అయిన వీధులకు తీసుకు వెళ్ళిన మహా ప్రవక్త శ్రీరాయ్. ఆయన ఏకేశ్వర పితృత్వం, సర్వమత సమన్వయం, సమగ్రత - పరిశుద్ధాస్తిక్యం విశిష్టతలను తెలిపారు.

వేదం, సనాతన హిందూ ధర్మం, అన్ని మతాలలోని ఆస్తిక్య సంప్రదాయాలను మేళవించి “బ్రహ్మధర్మం” అనే కిరణాన్ని శ్రీ రాయ్ ప్రసరింప చేశారు. ఉపాసనా మందిరాన్ని నిర్మించారు. ఆ మందిరంలో ఏ ఒక్క మతానికి ప్రత్యేక స్థానంలేదు. అన్ని మతములవారు తమతమ మత విశ్వాసాలకు, ధర్మములకు ఆటంకాలు కలగకుండా కలసి ఒకే చోట ఈశ్వరారాధన చేయాలని ఆయన అభిలాష. విగ్రహంలేని మందిరంలో విశ్వవిధాతను ఆరాధించడానికి ఫలం, పుష్పం, తోయం లేకుండా, “మానవ హృదయాన్నే’ ఉపాసనకు ఉపకరణగా ఆయన విధించారు. ఒక నూతన సృష్టి, నూతన విశ్వాసం, నూతన సాధన ప్రాతిపదికలుగా నిర్దేశించారు.

బ్రహ్మధర్మానికి ఆయువుపట్టు “ఏకేశ్వర విశ్వాసం”, దేవుడు ఒక్కడే అనేది సనాతన వేద భావన. ఎన్నో పేర్లు, ఎన్నో గుణాలు ఉన్న, ఆయన నిరాకారుడు, అద్వితీయుడు. ఏకేశ్వర విశ్వాసం ఆత్మజ్ఞానాన్ని ఇస్తుంది. ఆధ్యాత్మికోన్నతికి దోహద పడుతుంది. ఈ సమస్త విశ్వం అంతా ఆయన సృష్టి. సర్వ మానవులు ఆయన బిడ్డలే కనుక అందరం సోదరీ సోదరులం. ఈ ఏకేశ్వర భావనను మన మనస్సు, బుద్ధి, హృదయం, వాక్కు, జీవితంలో ప్రతిఫలింప చేయాలి.

విగ్రహారాధన కాని, కేవలం విజ్ఞానం కాని పరమేశ్వరారాధన కాలేవు. పరమేశ్వర ప్రీతి, ఆయన ప్రియకార్య సాధనయే ఈశ్వరారాధన అవుతుంది. “తస్మిన్ ప్రీతి: తస్య ప్రియకార్య సాధనంచ తదుపాసనమేవ” అని బ్రహ్మధర్మం ఘోషించింది. ఈశ్వర పితృత్వం, మానవ సౌభ్రాతృత్వం, మానసికారాధన, సర్వ మానవ సేవ ప్రతి మనిషికి ఈశ్వరునిచే నిర్దిష్టమైన కార్యములు, సర్వమానవ సేవ, వర్గ రాహిత్య సమాజం, కులతత్వ నిర్మూలనం, విశ్వమానవ కుటుంబం అనే మహదాశయాలు అన్నీ ఈ ధర్మ సూత్రాలకు సంబంధించినవే.

బ్రహ్మ సమాజం ఏ మత గ్రంథాన్ని ప్రమాణంగా స్వీకరించదు. కాని సర్వ మత గ్రంథములలోని సత్యం, సారం బ్రహ్మధర్మానికి ప్రమాణమే. ఏ ప్రవక్తలు, గురువులను దేవుని అవతారంగా స్వీకరించలేదు. కాని అందరు ప్రవక్తలు గౌరవనీయులే. సువిశాలం, సమగ్రం అయిన బ్రహ్మధర్మసారం ఇది.

ఏకేశ్వరుడైన భగవంతుడిని మానసికంగా ఏ గురువులు, బాబాలు, మధ్యవర్తులు లేకుండా నేరుగా ఆరాధించడం, ఉపాసించడం. ఉపాసన అంటే భగవంతుడికి దగ్గరగా కూర్చోవడం అని. అంటే ఆయన యందే మనస్సు లగ్నం చేసి, ఆయన గుణాలను మనవిగా చేసుకోవడానికి ప్రయత్నం చేయడం. బ్రహ్మసమాజీకులకు ఏ సందర్భంలోనైనా జననం నుంచి మరణం వరకు ఒకే

ఒక్క కర్మకలాపం, అది ఈశ్వరారాధనయే, ప్రార్థన. ఆకులు, అరటిపండ్లు, కొబ్బరికాయలు. అగ్నిగుండం, బలులు - ఈ బాహ్యకర్మకలాపాలు ఏ మాత్రం అవసరం లేదు, అవి నిరుపయోగం కూడా. పైగా అవి దృష్టిని, ఏకాగ్రతను మరలిస్తాయి. భగవంతుని ఆరాధనను ప్రక్కకు తోసివేస్తాయి. ప్రార్థనను ఒక విధిగా, నిత్య కర్మానుష్టానంగా, ఏకైక మత కార్యకలాపంగా ప్రతి ఒక్కరు అనుసరించాలి. శ్రద్ధతో చేసే ఏ కార్యమైనా 'యజ్ఞమే' అని వేద ఘోష.

భారతదేశంలో రాజకీయ దాస్య శృంఖలాలు తొలగి 70 సం॥లు దాటినది. కాని భావదాస్యం, ఆచార దాస్యం ఇంకా పోలేదు. ఎన్నో మూఢాచారాలకు స్వస్తి పలికాం. కాని ఈ 21వ శతాబ్దిలో కూడా ఇంకా పాత కాలపు వ్యర్థ ఆచారములు, మూఢ నమ్మకములు, విద్యాధికులలో సైతం కరుడు గట్టి ఉన్నాయి. భగవంతునిపై "భక్తి" కంటే "భయం" ఎక్కువైనది. అదే వీటన్నిటికి మూలకారణం. మన తాతలు, పెద్దలు చెప్పారని, ఆలోచించకుండా గుడ్డిగా ఆచరిస్తున్నారు. మనిషి డబ్బు సంపాదించే కొలది, మనశ్శాంతి, ఆరోగ్యం కోల్పోయి, మానసికంగా బలహీనుడై ఈ బాహ్యపైశాచిక శక్తులపై ఆధారపడటం ఎక్కువైనది. మతం పేరిట హింసా ప్రవృత్తి, రాజకీయ నాయకుల అవినీతి, స్వార్థం, కుల భేదాలు భరింపనలవి కాని స్థితికి చేరుకున్నాయి. వీటన్నిటిపైన సమరం సాగించవలసిఉంది.

ప్రతి బ్రహ్మసమాజికునికి భగద్విశ్వాసం, బ్రహ్మధర్మం జీవితంలో ప్రతిఫలించాలి. అప్పుడే సంఘంలో ఒక విశిష్ట స్థానం లభిస్తుంది. ధర్మంపైన, మనపైన ప్రజలకు అభిమానం పెరుగుతుంది. జగత్పిత ఒక్కడే అని, జాతి ఒక్కటే మానవజాతి అని, సర్వమానవులు భగవంతుని ప్రియసంతానమని ప్రకటించే విశ్వజనీన బ్రహ్మధర్మం ఈనాడు దేశానికి ఎంతో అవసరం. ఈ ధర్మాన్ని తుచ తప్పక ఆచరిస్తే ఎన్నో సమస్యలు మటుమాయం అవుతాయి, విశ్వశాంతి వ్యాప్తి చెందుతుంది. ఉపాసనలో ఆరాధించిన భగవంతుడిని సేవా కార్యక్రమాలలో దర్శించడం, ప్రకటించడం మన కర్తవ్యం.

ఇది బ్రహ్మసమాజ దృక్పథం. బ్రహ్మధర్మాన్ని నిత్యజీవితంలో మనసా, వాచా, కర్మణా అనుసరిస్తూ, ఏకేశ్వర విశ్వాసియై, ప్రార్థనాశీలాన్ని పెంపొందించుకొని, మూఢ నమ్మకాలను, ఆచారాలను వదిలించుకొని, నలుగురికి సహాయపడుతు, సంఘ అభివృద్ధిలో పాలుపంచుకుంటు జీవించడమే బ్రహ్మధర్మ జీవన విధానం. ఈ విధమైన భావనలు ఉన్నవారంతా ఏ మతము వారైనా వారంతా బ్రహ్మసమాజికులే. అటువంటి వారి సంఘమే బ్రహ్మసమాజం. ఈ ధర్మాలు ఎక్కడెక్కడ ఏయేమేరకు ఆచరింపబడుతుంటే, ప్రకటింపబడుతుంటే అక్కడక్కడ ఆయామేరకు బ్రహ్మధర్మం ప్రవర్ధిల్లుతున్నదన్నమాటే.

**యత్కరోమి, యదశ్నామి, యజ్జుహోమి, దదామి యత్,**
**యత్తపస్యామి, భగవన్, తత్కరోమి త్వదర్పణమ్. మాహం**
**బ్రహ్మనిరాకుర్యం, మామాబ్రహ్మనిరాకరోత్**
**అనిరాకరణమస్తు, అనిరాకరణమేస్తు॥**

**ఓమ్! బ్రహ్మకృపాహి కేవలమ్ ।**

**శాంతి: శాంతి: శాంతి:**

---

# సంఘసంస్కరణలు ఆవశ్యకత

**- సిలువేరు సుదర్శన్**

**(బ్రహ్మసమాజ 80వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన చర్చవేదికలోని ప్రసంగం)**

హిందూ సమాజ సంస్కరణ పితామహుడు, నవ భారత నిర్మాత, భారతదేశ వేగు చుక్కగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజా రామమోహన రాయ్ ప్రారంభించిన సంస్కరణోద్యమ లక్ష్యం ఈ నాటికి సంపూర్ణంగా నెరవేరలేదు. ఆయన పూనుకున్న సంస్కరణోద్యమ లక్ష్యం ఈ నాటికి కొంతవరకే స్థూలంగా పాక్షికంగా, కేవలం పరిమిత స్థాయివరకే ఫలించింది. కాని ఈ రోజుకు భారతీయుల మనస్తత్వంలో సమూలమయిన, సమగ్రమైన ప్రగతిశీలమైన మార్పుకొరవడింది.

మనకు స్వరాజ్యం ప్రాప్తించి రమారమి ఏడు దశాబ్దాలైన, సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు. మనరాజ్యం మనకు రెండు ముక్కలై వచ్చింది. పరతంత్రం తప్ప నిజ స్వాతంత్ర్యం కనిపించడం లేదు. నిజమైన స్వాతంత్ర్యం అనగా జాతీయ ఆత్మావిష్కరణ, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం.

ఒకవైపు మూఢాచారాలు, మూఢ విశ్వాసాలు, సాంఘీక దురాచారాలు, మానవత్వం లోపించిన అంధానుకరణ, ఇంకొకవైపు హద్దులు దాటిన పాశ్చాత్య నాగరికతా వ్యామోహం ఇది మనం సాధించిన ప్రగతి. భావ స్వాతంత్ర్యము వచ్చిన మాట నిజమే. అంటే రాజ్యాంగం ప్రకారం మనం నోటికొచ్చినట్లు ఏది పడితే అది ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం, విశృంఖలత్వం ప్రజాస్వామ్యం ప్రసాదించిన వరం. అంతే కాని, స్వతంత్రభావం మాత్రం

రాలేదు. భావస్వాతంత్ర్యం వేరు, స్వతంత్ర భావం వేరు, అని మనం గుర్తెరగాలి. దీనికి అనేక ఉదాహరణలు చెప్పవచ్చును.

భగవద్భక్తి ఒక వ్యాపారంగా, ఇచ్చిపుచ్చుకునే ధోరణీలతో కూడిన లావాదేవీలుగా మారిపోయింది. తిరుపతి వెళ్ళి మగ, ఆడ గుండు కొట్టించు కొని రావడం సర్వ సాధారణమై పోయింది. స్త్రీకి శీలంతో పాటు, జుట్టు, బొట్టు, కట్టు హక్కులు. ఇవి తీసివేయడం అశుభరకమైన చర్య అవమానం కూడాను పైగా జుట్టు తీసివేయమని ఏ పురాణాల్లో, ఏ శాస్త్రాల్లో ఉన్నదో అర్థం కావడం లేదు. వాటిని విగ్ వ్యాపారానికి అమ్మి సొమ్ముచేసుకోవడమా వారు నిర్వహిస్తున్న కార్యక్రమం.

ఒక వ్యక్తి చనిపోయిన వెంటనే మైలపడడమేమిటి ఎందుకో, ఏ శాస్త్రంలో కలదో, అంతుపట్టడం లేదు.

ఒక వ్యక్తి దురదృష్టవశాత్తు అద్దె కొంపలో ఉన్న నేరానికి చనిపోయిన వెంటనే శరీరం ఇంట్లో ఉండనివ్వకుండ బైటికి పంపించడం మానవత్వమా? రాక్షసత్వమా? చెప్పేది వేదాంతం అయినా ఆచరణలో రాక్షసత్వము కనపడుతుంది.

పురుషునితో పాటు స్త్రీకి వేదాధ్యయనం చేసే హక్కు, అర్హతలేదా? స్త్రీ గర్భధారణ చేస్తే, పురుషుడి శవం కుమారుడు మోసే హక్కు, అర్హత లేదా? వైధవ్యంలో ఉన్న స్త్రీకి వైదిక కర్మకాండలో పాల్గొనే అర్హతలేదా? మతపరమైన కార్యకలాపాలలో పాల్గొనకూడదా? వధూవరులను ఆశీర్వదించే అర్హత కోల్పోవడమా? వితంతువులు సంఘ బహిష్కృతులా? భర్త వియోగం నేరమా?

బ్రాహ్మణునితో పాటు బ్రాహ్మణేతరులకు పంచములకు వేదాధ్యయనం, వైదిక కర్మకాండ, ఉపనయనము మొదలైన వాటికి అర్హతలేదా? ఇటువంటి మూఢ విశ్వాసాలు, సాంఘిక దురాచారాలు లెక్కలేనన్ని కలవు. కొన్నింటినే ఉటంకించడమైనది. భారతీయులు స్వతంత్ర ఆలోచనలను కోల్పోయారు. వారికి మిగిలినవి రెండే రెండు అంధ అనుకరణ, పాశ్చాత్య వ్యామోహం. మనం సుమారు 1500 సంవత్సరాల బానిసత్వం అనుభవించాము. కాని మనం నేర్చుకోవలసినవి నేర్చుకోలేదు. నేర్వకూడనివి నేర్చుకున్నాము.

మనం పాశ్చాత్యులను వారి వేషభాషలు, సినిమాలు, లైంగిక విశృంఖలత్వం, విద్యావిధానం, ఆచార వ్యవహారాలలో సంతానం నిరోధం మొదలైనవి సాంఘిక వ్యవస్థలో ఆచరిస్తున్నాము. కాని వారి జాతీయ భావనలు, దేశభక్తిలో, ఐక మత్యంలో, క్రమశిక్షణలో, నైతిక ధర్మాలలో సంఘటన పద్ధతులు అనుకరించడం లేదు. వారంతా భారతదేశం వైపు చూస్తూంటే మనం వారి వైపు చూడడం జరుగుచున్నది. ఎవరికి ఎవరు ఏమిస్తారో అంతుపట్టడం లేదు.

మూఢ విశ్వాసాలు, సాంఘిక దురాచారాలు నిర్మూలించడానికి ఏకైక మార్గం నిజమైన ఆధ్యాత్మిక దృష్టి, చైతన్యం. దీనికై మన బ్రహ్మ సామాజికులందరు మార్గదర్శనం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన కలదు.

అవినీతి రాజ్యమేలుతుంది. అభివృద్ధి ఫలాలు జనానికి అందడంలేదు. యువత మేల్కోవాలి. ప్రతిఘటించాలి. వేశ్యావృత్తిని అరికట్టాలి. మత దురాచారాలను ఖండించాల్సిన తరుణం ఆసన్నమైనది. సత్ప్రవర్తన, మానవత్వం అవసరంలేని మతకర్మానుష్ఠాన్ని పరిహసించాలి. విగ్రహపూజల రూపంలో సాగుతున్న మోసాలను అరికట్టాలి. వర్ణ వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి. భూతాల అభూత కల్పనలను అడ్డుకోవాలి. ముహూర్తాలను, జాతకాలను చులకన పరచాలి. ఇవన్నీ దృఢ సంకల్పంతో కొనసాగించినచో దేవుడే సహాయపడును.

ఈ నాడు ప్రజాస్వామ్యంలో అందరికనాత్న యువత ముఖ్యమైనవారు. అవినీతి అంటే లంచగొండితనం, నల్ల ధనం, యువత దీనిని పెరగకుండా చూసుకోవాలి మనమందరం భారతదేశ పౌరులం, కొందరు పౌరులు తమ హక్కుల కోసం పోట్లాడుతారు కాని బాధ్యతల గురించి ఆలోచించరు. మన బాధ్యతలోని ఒక కర్తవ్యం అవినీతిని నిర్మూలించడం. నిరక్షరాస్యులు, బాధ్యతారహితులు లోకజ్ఞానం లేక డబ్బు ఆశ చూపించిన వారికే ఓటువేసి గెలిపిస్తారు. ఇదంతా యువత గుర్తించి సామాన్య ప్రజలకు అర్థమయ్యేట్టు చేయాలి. డబ్బు ఆశ చూపించిన వారికి ఓటువేయడము ఎంతనష్టమో మనము ముందు ముందు ఎంత బాధపడాల్సి వస్తుందో వారికి చెప్పాలి. ఇలా యువత గ్రూపులు గ్రూపులు అన్ని చోట్ల ధర్నాలు, నిరాహారదీక్షలు, సత్యాగ్రహాలు చేపట్టాలి. అవికూడ ప్రజలకు హాని కలుగకుండ నిర్వర్తించాలి. నిరక్షరాస్యతచే అవినీతి పెరుగుచున్నది. బాలకార్మికుల వల్ల ఎంతనష్టం జరుగుతుందో వారి తల్లిదండ్రులకు వివరించాలి. యువత వయో జనులకు విద్యనందిచాలి. ఎప్పుడైతే అవినీతిని పారద్రోలుతావో, అప్పుడే దేశం ఆనందంతో, సుఖశాంతులతో వెల్లివిరుస్తుంది.

పెళ్ళిళ్ళ పేరుతో దుబార ఖర్చులను తగ్గించాలి. వరకట్నాలను అడ్డుకోవాలి. అన్నార్తులను ఆదుకోవాలి. వందలవేలకోట్లు ప్రోగుచేసుకొని విదేశాలకు

పారిపోవుచున్నారు. ఈ దిశగా ప్రతిఘటించడానికి పూనుకోవాలి. ధనార్జనే పరమావధిగా ఉన్న ఈ కాలంలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సంఘానికందించి మనవంతుగా బ్రహ్మసమాజీకులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

జై బ్రహ్మ సమాజ్ !

జైహింద్ !!

## ఆంధ్ర బ్రహ్మసమాజ 80వ వార్షిక సమ్మేళనం 24, 25 మార్చి 2018, హైదరాబాద్ సమీక్ష

**- డా॥ జ్యోత్స్న ఇలియాస్**

ఆంధ్ర బ్రహ్మసమాజం 80వ వార్షిక సమ్మేళనం, మార్చి 24, 25వ తేదీలలో, హైదరాబాద్, హనుమాన్ టేకడీలోని దక్కన్ బ్రహ్మమందిరంలో జరిగింది. రాష్ట్రంలోని పలు సమాజాల సభ్యులు, తమిళనాడులోని కోయంబత్తూర్ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఆంధ్రబ్రహ్మసమాజ అధ్యక్షులు శ్రీ చల్లా కేశవచంద్ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు.

24వ తేదీ, శనివారం ఉదయం 10గంటలకు బ్రహ్మ మందిరంలో శ్రీ ఇలియాస్, బ్రహ్మ పతాకాన్ని ఆవిష్కరించి సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు. అనంతరం కాకినాడ సమాజ అధ్యక్షులు శ్రీ ఐ. జవహర్ సభ్యుల చేత బ్రహ్మధర్మ ప్రతిజ్ఞ చేయించారు.

హైదరాబాద్ సభ్యులు ఈశ్వరీయ మదన్ మోహన్ సభ్యులకు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ అజయ్‌గౌతమ్ నివేదిక సమర్పించారు. బాలబాలికలకు జాతీయ పండుగలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలను గురించి, వేదపఠనం శిక్షణ తరగతుల గురించి శ్రీ అజయ్ గౌతమ్ తమ నివేదికలో పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ చల్లాకేశవచంద్ తమ అధ్యక్షోపన్యాసంలో బ్రహ్మసమాజ ప్రగతి కోసం లోగడ కృషి చేసిన ప్రభృతులు అందరినీ పేరుపేరునా ప్రస్తావించి వారికి నివాళులు అర్పించారు. బ్రహ్మమందిర భవనానికి 93 ఏళ్ళు పూర్తి అయ్యాయనీ, మరో ఏడేళ్ళలో శతజయంతి జరుగుతుందనీ సభికులకు గుర్తుచేశారు. మందిరానికి మరమ్మత్తులు చేయించి, దాని సుందరీకరణకు పూనుకున్న ధర్మసాధని సంచాలకులు శ్రీ బందా రవిశంకర్‌ని అభినందించి, ఆ ప్రయత్నాన్ని ఆచరణాత్మకం చేసిన గుత్తేదారు శ్రీ మనోజ్ గ్రోవర్‌ని ప్రశంసించారు.

అనంతరం ధర్మసాధని మాసపత్రిక గురించి శ్రీ కేశవచంద్ సభ్యులకు వివరించారు. శ్రీ బందా రవిశంకర్ సంపాదకత్వంలో ధర్మసాధని ద్వైమాసిక పత్రికగా మారిందని హర్షం వెలిబుచ్చారు. బ్రహ్మధర్మ సిద్ధాంతాల వ్యాప్తిలో ధర్మసాధని పత్రిక పాత్రని వారు ప్రస్తావించారు. శ్రీ కేశవచంద్ పుస్తక ప్రచురణ గురించి మాట్లాడుతూ, గత కొన్నేళ్ళనుంచే సమాజం ఏ పుస్తకాలను ప్రచురించలేక పోయిందనీ, ఈ సంవత్సరం రెండు పుస్తకాలను పునర్ముద్రించామనీ వెల్లడించారు. 1980లో శ్రీదాకారపు అప్పారావుగారు అఖిలభారత బ్రహ్మసమాజ చరిత్రను రచించి ప్రచురించారని చెబుతూ, సమాచార వ్యవస్థలో ఆధునిక సదుపాయాలు లేని 80వ దశకంలో, అప్పారావుగారు పలు సమాజాలకు స్వయంగా వెళ్ళి సమాచారాన్ని సేకరించిన వైనాన్ని, వారి అంకితభావాన్ని స్మరించి నివాళులు అర్పించారు. నేటి తరం సభ్యులకు ఆ పుస్తకాన్ని అందించాలన్న ఆసక్తితో దాకారపు అప్పారావు గారి కుమార్తె శ్రీమతి సుజాతగారు పుస్తక ప్రచురణకు, చేసిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

వేదమంత్రాలు, ఉపనిషన్మంత్రాలతో బ్రహ్మగీతాంజలిని మరింత ఉపయుక్తంగా చేసి పునర్ముద్రించామని శ్రీ కేశవచంద్ తెలిపారు.

**దేవుడొక్కడే - జగత్పిత**
**జాతియొక్కటే - మానవజాతి**
**రాజ్యమొక్కటే - స్వర్గరాజ్యము**

అని ఉద్బోధించిన శ్రీ రాజారామ్మోహన్ రాయ్ పలుకులు నేటికి అవసరమనీ, భగవద్విశ్వాసంతో, ప్రార్థనతో, జీవితాన్ని సుగమం చేసుకోవడం నేటి పరిస్థితులలో మరింత అవసరమనీ వివరిస్తూ శ్రీ కేశవచంద్ క్రమం తప్పకుండా ఉపాసన చేసుకోవాలని సభ్యులకు పిలుపునిచ్చారు.

గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి ఫౌండేషన్ సంచాలకులు డా. కామరాజు సుగుణరత్నాకర్ గారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. బ్రహ్మధర్మం సనాతనధర్మానికి భిన్నమైనది కాదనీ, వేదాలలో, పేర్కొన్న సత్యాలనే బ్రహ్మధర్మం సిద్ధాంతీకరించిందనీ, సోదాహరణంగా వివరించారు. విద్య, వైద్యరంగాలను సంస్కరిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని శ్రీ రత్నాకర్ సహేతుకంగా నిరూపించారు. అనంతరం ఆంధ్ర బ్రహ్మసమాజం పునర్ముద్రించిన రెండు పుస్తకాలను

శ్రీ రత్నాకర్ ఆవిష్కరించారు. సీనియర్ సభ్యులను సత్కరించారు. శ్లోకాలు, మంత్రాలు, పద్యాలతో తమ ప్రసంగాన్ని రక్తికట్టించి సభికులను సమ్మోహితుల్ని చేశారు. హర్షాతిరేకంతో సభ్యులు లేచినిలబడి కరతాళధ్వనులు చేశారు.

భోజన విరామం తరువాత అధ్యక్షులు శ్రీ కేశవచంద్ సభ్యులకు క్విజ్ నిర్వహించారు.

ఆ తరువాత బ్రహ్మధర్మము ప్రకారము ఏది భగవంతుడు?, ఏది భగవంతుడు కాదు అనే అంశం పై చర్చ జరిగింది. ఈ చర్చకు శ్రీ బందా రవిశంకర్ అధ్యక్షత వహించగా, శ్రీయుతులు సిలువేరు సుదర్శన్, రాజేష్, ప్రవీణ్‌కుమార్, శ్రీమతి దాములూరి మధుబిందు పాల్గొన్నారు.

ముందుగా శ్రీ రవిశంకర్ బ్రహ్మధర్మము యొక్క అర్థము మరియు ప్రాశస్త్యాన్ని వివరించారు. బ్రహ్మ అనగా **"బృహదితి బ్రహ్మం, బృయాత్ న ఇతి బ్రహ్మం"** అని అనగా, సమస్త సృష్టి కంటే అధికుడు, సృష్టిలోన పొందలేని వాడు, సృష్టికర్త కావున పరమేశ్వరుడిని బ్రహ్మము అని కీర్తించారని తెలిపారు. ధారయతీతి ఇతి ధర్మము అనగా తప్పని సరిగా ధరించవలసినది, అనుసరించవలసినది ధర్మమని, మనుష్యులందరు తప్పని సరిగా అనుసరించవలసినది బ్రహ్మధర్మమని వివరించారు. బ్రహ్మధర్మమనే పదము మొదటి సారిగా వేదములోనే ఉపయోగించబడిందని తెలియజేసారు. బ్రహ్మమును అనుసరించువారి సమాజమే బ్రహ్మసమాజమని, శ్రీ రాజారామ్మోహన్ రాయి ఈ సమాజానికి అందుకే ఆ పేరు పెట్టారని చెప్పారు. బ్రహ్మసమాజ సిద్ధాంతములకు కూడా బ్రహ్మధర్మమనే పేరు అందుకే పెట్టారని తెలిపారు.

శ్రీ సిలువేరు సుదర్శన్ మాట్లాడుతూ పరమేశ్వరుడు అద్వితీయుడని, పరిపూర్ణుడని ఆయనను సృష్టిలోని పదార్థాలలో పొందలేమని, అందుచే సృష్టిలోని ఏ పదార్థాన్ని భగవంతుడని ఆరాధింపకూడదని స్పష్టముగా తెలిపారు. "బ్రహ్మధర్మము భగవంతుడు సర్వతోముఖ పరిపూర్ణుడని విశ్వసిస్తుంది. సర్వతోముఖ పరిపూర్ణుడనగా శక్తిలోగాని, యుక్తిలోగాని, జ్ఞానములోగాని, దయలోగాని, క్షమలోగాని, ధైర్యములోగాని, పరాక్రమములోగాని, న్యాయములోగాని ఇలా అన్ని రంగములయందు భగవంతుడే సర్వోన్నతుడని, ఆయనకంటే గొప్పవారు ఎవరు లేరని అర్థములు కలవు. పరమేశ్వరుని పరిపూర్ణత్వము గురించి పూర్తిగా మనిషి ఎన్నటికీ పూర్తిగా తెలుసుకొనలేడు, వివరించనూలేడు" అని చక్కటి వేదమంత్రముల అర్థముల ద్వారా వివరంగా సభ్యులకు వివరించారు.

శ్రీ రాజేష్ ఆంగ్లభాషలో తన అభిప్రాయాలను చాలా సూటిగా, స్పష్టంగా తెలియజేసారు. దేనినైనా భగవంతుడు అని ఒప్పుకునే ముందు కొన్ని విషయాలను ఆలోచించాలి, అంటే "మనలను సృష్టించినవాడు భగవంతుడు కాని, మన చేతిలో తయారయ్యే బొమ్మలు భగవంతుడు కాదని, అలాగే మనలను భగవంతుడు పోషించేవాడు కాని మనము పెట్టే నైవేద్యాలు తినేవాడు భగవంతుడు కాదని, మనకు రక్షణనిచ్చేవాడు భగవంతుడు కాని మనము కట్టిన కట్టడాలలో ఉంటు, మనుషుల రక్షణతో ఉండేవాడు భగవంతుడు కాదని" చక్కటి వివరణలతో సూటిగా సభ్యులకు అర్థమయ్యేలా సరళమైన భాషలో మాట్లాడారు (ఈ ప్రసంగం యొక్క పూర్తి భాగాన్ని విడిగా ప్రచురించడమైనది).

శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన అనుభవాల ద్వారా, భగవంతుడిని తాను అర్థం చేసుకున్న పద్ధతినే తాను సభ్యులతో పంచుకుంటానని తెలియచేసారు. **"ఏకం ఏవా అద్వితీయం బ్రహ్మం సన్నామ రూప వివర్జితం"** అనగా భగవంతుడు ఒకే ఒక్కడని, ద్వితీయం లేనివాడని, ఆయనకు నామాన్ని, రూపాన్ని ఆపాదించలేమని వివరించారు. ప్రతి దానిని ఒక నిర్దిష్ట కాల పరిమితితో సృష్టించి, పోషించి ఆ కాలపరిమితి పూర్తి అవగానే దానిని నాశనం చేసే సృష్టికర్త ఒక్కడేనని, ఇవన్ని చేయటానికి వేరు వేరు దేవుళ్ళు అవసరం లేదని చెప్పారు. పరమేశ్వరుడు కాలమును సైతం లయము చేయగలవాడని, కాలాతీతుడని చెప్పారు. "ఒక మంచి వంటకాన్ని చక్కగా ఆస్వాదించగలుగుతాము, సంతోషంగా భుజించగలుగుతాము కానీ ఆ వంటకంలో వంట చేసిన వ్యక్తిని వెతకలేము కదా! అదే విధముగా సృష్టిలో ఉన్న వివిధ రకాల వాటన్నింటి వల్ల సంతోషంగా ఉంటు ఇవన్నీ కల్పించిన పరమేశ్వరునికి కృతజ్ఞత చెప్పుకోవాలే కానీ ఈ సృష్టిలో ఆయనను వెతికే ప్రయత్నం చేయకూడదని, సృష్టిలోని ఏ పదార్థములో కూడా భగవంతుడిని వెతకలేమని" వివరించారు.

చివరగా శ్రీమతి దాములూరి మధుబిందు మాట్లాడుతూ బ్రహ్మధర్మ సిద్ధాంతము భగవంతుడు ఏకమేవాద్వితీయుడని, సర్వతోముఖ పరిపూర్ణుడని స్పష్టంగా చెప్తుందని తెలిపారు. ఆయన అత్యంత శక్తిశాలి అని, ఆయనను ఎదిరించగలిగినది ఏదీ లేదని చెప్పారు. శక్తిలో, యుక్తిలో, దానంలో, ఐశ్వర్యంలో మరి దేనిలో చూసినా పరమేశ్వరుడికి సాటి వచ్చేది కాని, ఎదురు నిలిచేది కాని ఏదీ లేదని వేదం స్పష్టంగా తెలుపుతోందని వివరించారు.

ఈ విషయమును అర్థము చేసుకోలేని మనుషులు వివిధ రకముల దేవుళ్ళను, వివిధ రకముల మతములను కల్పించుకొని తగవులాడుకుంటున్నారని ఎన్నో సంవత్సరముల క్రితం వేమనగారు చెప్పిన "శివుడు బ్రహ్మమనుచు....." అనే పద్యమును చెప్పి వివరించారు. ప్రచారంలో ఉన్న కొన్ని పురాణ కథలను ప్రస్తావించి అటువంటి కథల ద్వారా మనుషులు తాము దేవుడి కంటే గొప్పవారమని చెప్పే ప్రయత్నం చేసారని, భగవంతుడి పేర్ల పట్ల మనుషులకు గౌరవం లేకుండా చేసారని, మనుషులను భగవంతుడికి దూరం చేస్తున్నారని వివరించారు. భగవంతుడి అద్వితీయత్వాన్ని, పరిపూర్ణత్వాన్ని ప్రతి మనిషి గ్రహించాలని, పరమేశ్వరుడిని మనుషులు రాసిన కథలలో చెప్పిన విధంగా కాకుండా వేదములో వివరించిన విధముగా తెలుసుకొని తమ జన్మములు ధన్యము కావించుకోవాలని చెప్పారు.

ఆయా వక్తలు మాట్లాడిన దానిని తిరిగి సభ్యులకు సంగ్రహంగా వ్యక్తం చేస్తు ఆ ప్రసంగాలకు తగిన వేద శ్లోకాలను, చక్కటి కథలను ఉటంకిస్తు శ్రీ బందా రవిశంకర్ బ్రహ్మధర్మం ప్రకారం ఏది భగవంతుడు? ఏది కాదు అనే అంశాన్ని మరింత వివరంగా సభ్యులకు తెలియచేసారు.

వక్తలందరు తమదైన శైలిలో చాలా చక్కగా ప్రసంగించారని సభ్యులందరు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు.

తేనీటి విరామం తరువాత, సాయంకాలం 5 గంటలకు గతించిన బ్రహ్మసమాజ సభ్యులను సంస్మరించుకొని, వారికి నివాళి అర్పించారు. 6 గం॥ 30 ని॥లకు - సాంస్కృతిక కార్యక్రమంలో బ్రహ్మగీతాలాపన, పాఠశాల బాలల నృత్యప్రదర్శన జరిగాయి.

ఆదివారం, 25వ తేదీ - ఉదయం 9 గంటల 30 ని॥లకు - బాలల వేదపఠనం జరిగింది. గురువు శ్రీ బందా రవిశంకర్ నేతృత్వంలో 4 నుంచి - 18 సం॥ల లోపు బాలబాలికలు స్వరయుక్తంగా చేసిన వేదపఠనం విని సభికులు ఆనందించారు. ఆ తరువాత శ్రీ బందా రవిశంకర్ బ్రహ్మోపాసన చేశారు. వేదాలు, ఉపనిషత్ పరిభాష, కాలక్రమేణా ఎలా వక్రీకరించబడి, ప్రజలను సత్యానికి దూరం చేసిందో శ్రీ బందా రవిశంకర్ ఉదాహరణలతో వివరించారు. సనాతన ధర్మమే బ్రహ్మధర్మమన్న విషయాన్ని స్పష్టంచేసి, ప్రార్థన ప్రాముఖ్యాన్ని బందా రవిశంకర్ సభికులకు గుర్తుచేశారు.

నేటి సమాజానికి అవసరమైన సంఘసంస్కరణలు అన్న అంశంపై చర్చ జరిగింది. శ్రీ ఇలియాస్ ఈ చర్చను నిర్వహించారు.

విశాఖ పట్టణం నుంచి వచ్చిన శ్రీ హిమకర్ టాటా నేటి తరాన్ని - పిల్లలను, యువకులను ప్రభావితం చేస్తున్న ప్రసార, ప్రచార మాధ్యమాల దుర్వినియోగం వలన, ఆధునిక జీవన సరళి వలన పిల్లలు, యువకులకు - నేర్వరానిది నేర్చి, నేర్వవలసింది వదిలేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.

శ్రీ సుధామ మాట్లాడుతూ పిల్లల విద్యాబోధనకు శ్రీకారం చుట్టవలసిన అమ్మ 'ఒడి' నేటి పిల్లలకు పూర్తిగా అందడంలేదని అమ్మ లాలన, తండ్రి పాలన పిల్లలకు సమగ్రంగా లభ్యం కాని విధంగా నేటి వ్యవస్థ ఉన్నదనీ అన్నారు. ఇంటగెలిచాకే రచ్చగెలుద్దాం అన్న ఆశయం నేటి యువతకు ఉంటేనే పిల్లలకు శిక్షణ, క్రమశిక్షణ సక్రమంగా అందించగలమని అభిప్రాయపడ్డారు. మనల్ని మనం సంస్కరించుకోవడం, సంఘసంస్కరణకు మొదటి అడుగు అన్నారు.

బ్రహ్మసమాజ సీనియర్ సభ్యులు, సంఘసేవిక శ్రీమతి నందితాసేన్ (85 సం॥ల వయస్సు), వివాహవ్యవస్థ ప్రాముఖ్యాన్ని వివరించి, కుటుంబ వ్యవస్థను పటిష్ఠంచేస్తే, సంఘం క్షేమంగా ఉంటుందన్నారు. నేటి తరంలో మేధాశక్తి పెరిగిందని, సత్ప్రవర్తనతో పెరిగిన పిల్లలు, పెద్దల విలువల్ని అర్థం చేసుకుని ఆచరిస్తారనీ వివరించారు.

దాదాపు నాలుగు దశాబ్దాలు అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీలో విద్యాబోధన చేసిన ప్రొ. అమినా కిశోర్, నిత్యజీవితంలో 'మాట'కి గల పలుకుబడిని ప్రస్తావించారు. 'అహం' అనే పొరని తొలగించి, మాట అనే సాధనాన్ని మనస్ఫూర్తిగా వినియోగిస్తే మనమధ్య అభిప్రాయ భేదాలు రావనీ తప్పు చేసినప్పుడు దానిని ఒప్పుకొని, సరిదిద్దుకుంటే ఘర్షణలు, గొడవలు రావని చెప్పారు. బ్రహ్మసమాజం పుట్టిన ఆనాటి సమాజంలో స్త్రీల పట్ల జరిగిన విధంగానే 200 ఏళ్ళ తరువాత నేడు కూడా స్త్రీలకి రక్షణలేదా, తరాల తరబడి స్త్రీల సంరక్షణేనా? మనం తప్పులు దిద్దుకోలేమా? అని ప్రశ్నించారు.

విజయవాడనుంచి వచ్చిన ముస్లిం సోదరులు సూఫీ సులేమాన్ ఖాన్ గారు ఈ విషయం గురించి మాట్లాడుతూ, ఇటువంటి భిన్న మతాలవారి ఆత్మీయ సభలు, సత్సంగాలు జరిగితే, మనమధ్య భావసారూప్యత, అవగాహన పెరుగుతాయన్నారు. తెలుగు, సంస్కృతం, ఉర్దూ భాషల్లో గ్రంథాల నుంచి అనర్గళంగా ఉదహరిస్తూ వారు, తనను తాను తెలుసుకున్నవాడు సర్వస్వాన్ని తెలుసుకోగలడన్నారు.

శ్రీ సిలువేరు సుదర్శన్, రాజారామ్మోహన్‌రాయ్

ప్రారంభించిన సంస్కరణలు నేటికీ పూర్తిగా ఆచరణలోకి రాలేదనీ, ఎన్నో దురాచారాలు ఇంకా నేటి సమాజంలో ఉన్నాయని, పాశ్చాత్యపాలనలో మన అస్తిత్వాన్ని మరిచిపోతున్నామనీ హెచ్చరించారు.

విశాఖపట్నం నుంచి వచ్చిన పాస్టర్ ప్రభుకుమార్ గారు ఈశ్వర విశ్వాసం, ప్రభుభక్తి ఉన్నవారికి మంచి విలువల ప్రాముఖ్యం తెలుస్తుంది అన్నారు. బ్రహ్మకృపను మించిన తరుణోపాయంలేదనీ, మనిషి ఉన్నంతకాలమూ, సమాజం ఉంటుందనీ, సమస్యలు కూడా ఉంటాయనీ, అంతరంగాన్ని శోధించి, ప్రక్షాళన చేసుకుంటే బాహ్యరంగం బాగుపడుతుందని చెప్పారు.

ఈ చర్చకు అధ్యక్షత వహించిన శ్రీ ఇలియాస్, వ్యక్తికి - సంఘానికివున్న బంధాన్ని వివరించారు. సంఘం, తల్లి ఒడిలా ఆశ్రయం ఇస్తుందనీ, తండ్రిలా శిక్షించగలదనీ, సోదరభావంతో సహకరిస్తుందనీ, గురువులా శిక్షణనిస్తుందనీ అన్నారు. ఎన్నో పరిస్థితులు, సవాళ్ళు, సమస్యలు, యుద్ధాలు, ప్రకృతి విలయాలను తట్టుకుని నేటి సమాజం ఏర్పడిందనీ వర్ణించారు. సంఘం ఒక అద్భుతమైన వ్యవస్థ, అతి శక్తివంతమైన సాధనం అన్నారు ఇలియాస్... ఎటువంటి సమస్యలూ లేని అద్భుతలోకం - యుటోఫియా ఎలా ఉంటుందో చెప్పమని సభికులను ఇలియాస్ అడిగారు.

భోజన విరామం తరువాత ఆంధ్ర బ్రహ్మసమాజ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక జరిగింది. ప్రస్తుత అధ్యక్షులు శ్రీ చల్లా కేశవచంద్. ప్రస్తుత కార్యదర్శి శ్రీ అజయ్ గౌతమ్ తమ పదవులలో కొనసాగాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

బ్రహ్మపతాకాన్ని డా॥ మాధవరావు గారు అవనతం చేశారు. జాతీయగీతాలాపనతో ఆంధ్ర బ్రహ్మసమాజం 80వ వార్షిక సమ్మేళనం విజయవంతగా ముగిసింది.

✧

# Social Reforms Required for todays society

(Speech given in debate at 80th annual congregation of Andhra Deccan Brahmo Samaj)

**- Himakar Tata**

Five years back we all met up at Pune for the 122nd Brahmo Conference, and had similar discussions. But offer no consolation to us about the uncontrolled downslide in the moral index of our society. Young generation these days have been brainwashed into believing that they should never ever take a "No" for an answer to their demands.

TV and Internet addiction leads to lesser social interaction, lack of concentration and are poor in reading and solving mathematical problems. Exposure to violence on TV leads to psychological disorders with children becoming aggressive. Exposure to violence, including murder and rape, inappropriate sexuality, offensive, derogatory and lewd comments in guise of comedy in feature films, reality shows and television serials are impacting the psycho-social development of youth and children and corrupting their minds

Have we reached the End of Idealism – where honesty is no longer considered a virtue in the real world? Popular Philosopher Michael Sendel warns of the consequences of our transition from a "market economy" to a "market society" in which social relations are valued using the narrow currency of profit and loss. I would instead focus more on the implications of the above trends on our agenda for the Indian Youth for the future. So, has the free Indian society maintained the same trend in "social progress" as compared to our material advancement during the last 70 years?

Brahma Samaj brought so many Changes in the society when it was Founded. So many social evils & cruel Practices were abolished by the Brahmo leaders. Strengths of Brahmo Samaj lie in the glorious heritage created by the intrepid crusade against social evils. Weakness manifested in the form of

declining interest of the Youth in Brahmo Samaj activities. When we dig deeper into the genesis of this problem, we find that it is linked to the societal changes that have enveloped our society. We have all been sucked into the "Rush of Life".

Where is the time and opportunity for an entire family to meet up for a "sit down dinner" at home preceded by an "upaasana" or any form of prayer. So where is the question of ensuring that a "family that prays together, stays together".

To start again we need to take a few steps back in time by visiting to regain the peacefulness that is so elusive in our times. Assuming that youngsters do manage to take a break to come to the Samaj Mandirs, do we plan to use them as captive audiences just for protracted prayer sessions followed by elaborate historical discourses extolling the virtues of our departed leaders? Let us take caution by reminding ourselves that spiritual ideals and belief have little value unless they manifest/translate themselves into service for society. Each Samaj has to reinvent itself by creating social service projects for itself, starting with the local community. Only then will these projects serve as reference points to inspire youngsters to come all the way and put their ideas and energies into productive and use for the society.

a) Formation of Youth Forums. They should be linked to skill development institutes.

b) Which means that Brahmo Samajs will have to broaden their horizons involving non – Brahmo individuals in Samaj activities. This will help to build synergies through their talents

c) We need to use the energies of the youth in social service activities during famines, flood and epidemic relief.

d) Brahmo Samaj and Prathana Samaj need to reach out to the weaker sections of the society by providing financial and material assistance to the poor, sick and suffering.

e) Since addiction to internet causes odd or unacceptable behavior leading to negative consequence, one has to consider alternative recreational solutions such as outdoor games. Therefore, it would be worthwhile for Brahmo Samaj/Prarthana Samaj to sponsor sports and recreational clubs

f) More than economic problems, certain students lack hope. They are expected to settle for mediocrity. Therefore, we shall have to find role models from different professions that young people can relate to – journalists or civil servants or chartered accountants. The idea is to ignite optimism and get them to rely on their own hard work independent of the atmosphere.

In my concluding portion, I would like to sign off with a fleeting reference to "Positive Intelligence", a concept developed by a Stanford University Professor and CEO Coach. It is based on Shirzad Chamine's best-selling book, Stanford lectures and breakthrough research work with hundreds of CEOs and their executive teams. This concept believes that with greater mastery over your mind you can tackle your greatest challenges with calm, clarity, creativity and laser focused action. It helps you to take command of your mind, so you can activate its vastly unused powers to reach your untapped potential mind.

Intelligence Quotient a small role in professional success. Intelligence has to be correlated with conscientiousness, a

personality trait marked by diligence, perseverance and self-discipline. Intelligence is of no use unless you learn to cultivate your own sense of well-being and optimism.

As stated by life coach Sarah Alexander – Positive intelligence is our focus and action on the positive. What we focus our minds upon has the power to enhance our mental well-being (or destroy it). PQ is acquired by

1) Increasing empathy for yourself and others

2) Developing your creative mind and giving yourself the chance to explore and innovate

3) Making decisions based on one's core values and then act

4) By recording 5 positive things that happen each day.

Can the above exercise be a soothing balm for the troubled minds of the 21$^{st}$ century, irrespective of which generation they belong to? There is no harm in the Prarthana Samaj/Brahmo Samaj making a beginning for our youth.

**"Om Brahma Krupahi Kewalam!"**

# Brief Review Report on 80$^{th}$ Annual Conference

(Andhra Deccan Brahmo Samaj - 24$^{th}$ & 25$^{th}$ March 2018 at Hyderabad)

**- Ch. Keshav Chand**

The 80$^{th}$ Andhra Brahmo Samaj Conference was held on 24$^{th}$ and 25$^{th}$ March 2018 in Hyderabad Dn. Brahmo Samaj Mandir, Hanuman Tekdi, Abids, Hyderabad. Andhra Brahmo Samaj is a state body which has got its Samajees in Hyderabad, Kakinada, Rajahmundry, Eluru, Machilipatnam, Chirala and Epuripalem. We conduct annual conferences in these samajees. The last one was held in Machilipatnam in 2014. The conferences could not be held in subsequent years. Sri Challa Kesava Chand is the present President and Sri Ajay Gautam is the Secretary. About 100 delegates from all parts of Andhra and Telangana and Coimbatore have participated in the Conference.

The conference commenced with Brahmo Flag hoisting at 9 AM on 24$^{th}$ Mar 2018 by Sri Ilyas Ahmad. Brahmo Pledge was administered by Sri I. Jawahar, President, Kakinada BS. "Upanishad mantra pathanam" was rendered by Sri Sudarsan and Ajay Gautam. Later Brahmopasana was conducted by Sri Challa Kesava Chand. At 11 AM Inaugural session was commenced. Dr. K. S. Ratnakar, Director, Global Medical Education & Research Foundation, Global Hospitals, Hyderabad is the Chief Guest. Sri E. Madan Mohan welcomed the dignitaries on to the Dias. Mr Ajay Gautam, Secretary submitted his report and explained about the Samaj activities. Later Presidential address was delivered by Mr C. Kesava Chand. He appealed to all members to attend the Mandir every Sunday and spread the Brahmo message. Then the Chief Guest addressed the gathering. Two books were released by the Chief guest. One is the "All India Brahmo Samaj History" in Telugu wrote by late Sri Dakarapu Appa Rao. This book was first published in 1980 and now on demand reprinted by his daughter, Smt G Sujata Sagar. This book covers the entire history of all Brahmo Samajees , its leaders and workers in India. The second book released is " Brahma Geetanjali " , the collection of Brahmo Songs and prayers ( Fifth Reprint). Later Brahmo elders –

S/Sri Sudarsan, Deepak Nandan, Madan Mohan, Dr Jyotsna, Ilyas, Dr Madhava Rao Smt Nandita Sen, Prof. Amina Kishore were honoured.

In the afternoon, a "Quiz programme on Brahmo Samaj " was conducted by Mr C Kesava Chand. It was well enjoyed by all. Then first discussion – "As per Brahmo Theology, What is God and what is not" was held. This was chaired by Sri Banda Ravisankar and S/Sri S Sudarsan, Rajesh Kumar, Pravin Kumar and Smt D.Madhu Bindu participated in the discussion.

Some of the importent points from the discussion;

The session was started by Sri Banda Ravi Sankar, explaining about the meaning and the importance of "Brahmo Theology (Brahma Dharma)". He explained that "As per vedas, the meaning of Brahma is "Bruhad iti Brahmam", "Brooyat Na iti Brahmam". Almighty is the creator of the entire creation, hence he is superior to the creation. We can never perceive him in this creation".

As per vedic Sanskrit, "Dharmam means – Dharayate iti Dharmam". Dharma should be followed by every Human being. The followers of Brahma (The God Almighty) are called brahmos and the congregation of brahmos is called Brahmo Samaj. Taking forward this philosophy, Sri Raja Ram Mohan Roy named this association as Brahmo Samaj. The principles of Brahmo Samaj are called Brahma Dharma", he explained.

The Senior Brahmo Sri Siliveru Sudarshan explained the topic in detail and quoted Veda mantras. He told that "God is only one, the all perfect, he can't be perceived in the creation. So we should not worship anything of the creation as God. Brahma dharmam believes that God is all perfect and the highest in all aspects like power, intelligence, knowledge, kindness, forgiveness, courage and justice. Nothing is greater than Almighty and man cannot perceive or explain about the perfectness of the Almighty".

Mr. Rajesh Kumar shared his views by stating that instead of imagining how God looks like, we rather try to impress him with our good deeds. No image, tree, animal or human can replace or represent God. He does not need our help to exist, rather we need his help to survive and attain the purpose of life. He asked everyone to think logically and with common sense about who can be God and who cannot be called as God. No human can be in-charge of God and cannot define his time of availability. God is omnipresent and all seeing, nothing can hide him nor can control him.

Mr. Praveen Kumar tried to share his personal experiences about understanding the mightiness of God. He explained the vedic hymn "Ekam Eva Advitiyam Brahmam Sannama Rupa Vivarjitam" meaning God is only one, there is no secondary to him and we can't attribute any name or form to him. He opined that God only can create and sustain everything within a specific time and after that, He will destroy every-thing and to do all these things God alone is sufficient, he doesn't need any helpers. He can even destroy the time and he is above the time. He gave an example that as we can enjoy a tasty dish, but cannot find the chef who prepared it, similarly, while experiencing the beauty of the creation we can't perceive the creator in this creation.

Smt. Damuluri Madhu Bindu shared her views while explaining brahmo

theology. In her words, “God is only one and there is no secondary to him and he is all perfect”. Referring to vedic hymns, she said that almighty is un-comparable in all aspects like power, intelligence, charity, wealth etc and no one can confront him. She expressed her anguish about fellow beings unable to understand the oneness of God and how they create lots of deities, castes, religion and quarrel among themselves. She also mentioned some of the popular stories, fictions and explained how those stories have belittled the exalted meaning of the various names of God and the way it has deviated people from God. She further affirmed that people should be very careful with the understanding of myths and superstitions created by such stories written with vested interests that create confusion and should not be misguided. She advised seekers of God to follow Brahma Dharma and pursue their lives in achieving the purpose for which it is awarded.

Complimenting the opinions expressed by speakers, Sri Ravi Sankar summarized their views by quoting relevant vedic mantras and he concluded. Audience expressed their appreciation for the wonderful discussion organized by the Brahma Samaj that helped them gain further insight.

Afterwards, the departed Leaders of Brahmo Samaj - Dr T Rajyalakshmi, Sarva Smt /Sri I. Sesharatnam, Janamanchi Jahnavi and Prathi Seshayya garu were remembered for their services and homage was paid by lighting the lamps. Later Songs from ‘Brahma Geetanjali “were sung by the members led by Smt Sowbhagya Lakshmi and are feast to ears. Cultural dance programme was performed by school students, which was applauded by all.

On 25th March, the programme commenced at 9.00 AM with recital of “Vedam” by youngsters. Brahmopasana was performed by Sri Banda Ravisankar.

Next the second discussion was held on - “Social reforms required for today’s society”. This was chaired by Sri Ilyas Ahmad and S/sri Sudhama, Himakar Tata, Sufi Suleman Khan, Smt Nandita Sen, Prf. Amina Kishore, S.Sudarsan, Ahmad jani, Rev. Prabhu Kumar etc participated in the discussion.

Some of the important points from the discussion;

Sri Himakar Tata (from Vishakhapatnam) has expressed his opinion on today’s generation. he said that children and youth are gettion attracted to wards misuse of brodcasting and media. And in today’s lifestyle, children and youth are learinig what should not be learnt while leaving the things should be learnt.

Mr. Sudhama said that, “children: of today’s generation are Missing the sweet ness of mother’s teaching and father’s love and affection. Improving moral and ethical values is the first step towards reforming of society. If it is implemented by present youth it will be carried forward to next generations.

Social activist Smt. Nandita sen (85yrs) said “the importance of marital life and family stubbornness will lead to safe and secured society. She expressed that today’s generation is of high intellectuals. Children of good cultured families will understand the importance of moral an implement in their life which may lead to a good society.

Ameena Kishore professor of alighad muslim university said that a ‘WORD’ has a vast importance in daily life. The idea of selfness (aham) should be abolished. If communication is used

heart fully then there will be no misunderstanding. Acceptance of fault will not lead to corruptions and fights.

Brother Suphi Sulemeankhan (from Vijayawada) expressed that congregation of different religious people will lead to brotherhood feeling amongst people. He said that the one who tries to understand himself will also understand the the entire universe. Explaining this he gave examples from the scripts of Telugu, Sanskrit and Urdu.

Sir Siliveru Sudershan expressed that the social reforms started by Raja Ram Mohan Roy are not implemented completely. Many superstitions and evil practices are covering our society. Due to foreign invasion, we are forgetting our culture.

Pastor Prabhakar (from Vishakha patnam), said that the one who has faith and affection towards almighty will know the importance of moral and ethical values. God's grace is the only source for the existence of mankind.

Finally, Mr. Illiyas, president of the discussion explained the relation between human and society. Society gives shelter to man like a mother and punishes like father. Like a brother it supports in every way and gives us education. He said that present world was built, passing through a lot of different situations, problems, wars as well as reforms and natural disasters. He affirmed that society is one of the wonderful community and a powerful weapon to mankind.

Later the General Body meeting of Andhra Brahmo Samaj was held and the present President and Secretary were re elected unanimously. The conference was concluded with Lowering of Brahmo Flag (Brahma pataka avanatam ) by Dr Madhava Rao and singing national Anthem "Janaganamana ". — with Kalli Pradeep and 5 others.

**Om Brahma Krupahi Kevalam.**

✧

# What is God and what is not God

(Speech given in debate at 80th annual congregation of Andhra Deccan Brahmo Samaj)

**- Rajesh**

What is God: who is god, whom can we call as God, is there a definition? Law? rule? If there is such a thing, then I am sure it is defined by humans based on their own intellect or prejudice. Then how can we say what is God and what is not? I want to put forward some thoughts which are common sensical and reasonable.

1. God must be perfect, meaning there cannot be any defect. He is not human, so how can we say whether he is perfect or not? For this, we need to think about the God we worship. Is he perfect? or is he called a thief? Robber? Cheat? Can he be blind? Arrogant? Unreachable during some time of the day? Unavailable for some reason? If so, can he be God?

2. God cannot have a birth or death, he cannot be compared to a man. Does he need to take birth to make man believe that he is God? Are we so naïve to believe humans as God? If someone claims to be God, then does he fulfil the above points? If he is God, then is he perfect? Does he not feel pain or is he not emotional? I believe that no human can be God.

3. God cannot have a family like human beings, he cannot be treated as a family member.

4. God cannot be created nor destroyed,

he cannot die, is he so helpless that he should die? If a human claim to be God, he cannot die, he is above pain and death. Have we not seen any human who claims to be God die a natural or unnatural death? Can he call himself as God or his form?

5. He is supreme and cannot be controlled but if we think that we can control God, then we are mistaken, he cannot be controlled.

6. God cannot be challenged, threatened or blackmailed emotionally.

7. God is not moved by emotions, rituals, money or sacrifices, he cannot be altered or manipulated by our rituals. I believe that we can please him by our good deeds than by our rituals or sacrifices. He will be more pleased if we feed a poor person than feeding an idol with milk or any expensive oil. Do you know that snakes die if they are fed with milk? We cannot please god with mindless rituals.

8. He is all powerful and almighty, there is nothing beyond his control.

9. Nothing can hide from him, not even darkness. He is not found in a single particular place but found everywhere and at any time. Nobody can deny us access to God at a particular time or place. We cannot put God at a designated place and start giving people access to him, this is impossible.

10. If we think that God needs our money or food or clothing etc, then we are mistaken. He does not need our help to survive but we need his help to survive. If someone thinks that we are responsible for him to survive, then it will be our foolishness.

11. He is beyond the natural laws or anything that limits humans, nothing can limit God from doing anything which is otherwise humanly impossible. Since we are humans, we always think with our understanding of God with carnal mind. We need to think beyond human abilities and possibilities.

What is not God:

1. Any man-made idol, image, picture, drawing, tree or any natural / artificial form cannot be God. We do not need to imagine in what form God is, it serves no purpose. What we need to understand is how we can please God by our deeds.

2. He is not man or woman, he is beyond gender and any form as no one has seen him, we do not need to understand his gender since he is God, he is beyond our understanding of gender.

3. No material can take the form of God, any man-made image cannot be worshipped as God. We are his creation as per his idea of human being. We ought to be devoted to him who formed us rather than making our own God.

4. God does not need food, water, milk, gold, blood or anything to survive.

5. He does not need to be fed, awakened or put to sleep. God does not need to sleep or rest, he cannot be tired. It is human understanding of God that he needs to be awakened. Its rather the opposite, humans needs to be awakened from these beliefs.

6. Animals cannot be called as God since they are highly dependant and cannot even think for themselves. God gave us those animals to assist us let's say in farming etc. a tree or animal is the creation of God and not God.

7. Everything is created by God and no created thing can be called as god in this universe or beyond, the sun, moon, stars, planets etc cannot replace God. If they are so mighty and majestic, imagine the creator. How efficient the creator might be? Can we even comprehend?

Conclusion

As I have mentioned earlier in this

discussion, the form of God is beyond our imagination and thinking. We need not bother about how we see him or how he appears. Instead, we need to focus on how we can please him. Human creation cannot be God and humans/animals cannot be called God or even his forms. God has given us wisdom and reasoning, we need to use this in concluding on who can be called as God and who cannot be. If we genuinely seek God, he will guide us in understanding him. For that we have to be open and ready to learn even if it challenges our ancient understanding of God.

## సమాజ వార్తలు

**24-3-2018 నమస్తే తెలంగాణ:**

**బ్రహ్మసమాజం కొత్తది కాదు**

సుల్తాన్ బజార్, మార్చి 24: బ్రహ్మ సమాజం అనేది కొత్తగా వచ్చింది కాదని, అన్ని మతాలలో ఉన్నదేనని గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ షౌండేషన్ గ్లోబల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కామరాజు సుగుణా రత్నాకర్ అన్నారు. ఈ మేరకు శనివారం హనుమాన్ టేక్డీలోని దక్కన్ బ్రహ్మసమాజ మందిరంలో ఆంధ్రబ్రహ్మ సమాజం 80వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆకాశవాణి విశ్రాంత వ్యాఖ్యాత ఇలియాస్ అహ్మద్ బ్రహ్మపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగత్ పిత ఒక్కడేనని, మానవజాతి ఒక్కటేనని, మానవులందరూ భగవంతుని ప్రియ సంతానమని ప్రకటించే విశ్వజనీన బ్రహ్మ ధర్మం నేడు దేశానికి అవసరమని అన్నారు. ధర్మాన్ని సరైన రీతిలో ఆచరిస్తే సమస్యలన్నీ తొలగిపోయి విశ్వశాంతి ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా సమాజ సభ్యులు బ్రహ్మ సమాజ సిద్ధాంతాలను పాటిస్తామని బ్రహ్మ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బ్రహ్మ సమాజ స్థాపకులు రాజారామ్మోహన్‌రాయ్ జీవిత చరిత్రపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర బ్రహ్మసమాజం అధ్యక్షుడు చల్లా కేశవచంద్, కార్యదర్శి అజయ్‌గౌతమ్, ఈశ్వరీయ మదన్ మోహన్, ఆకాశవాణి విశ్రాంత వ్యాఖ్యాత జోత్స్న, సిలువేరు సుదర్శన్, దాములూరి మధుబిందు, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**25-3-2018 సాక్షి:**

**ఘనంగా ఆంధ్ర బ్రహ్మ సమాజ వార్షికోత్సవం:**

సుల్తాన్ బజార్: ఆంధ్ర బ్రహ్మ సమాజం 80వ వార్షికోత్సవం శనివారం బొగ్గులకుంటలోని దక్కన్ బ్రహ్మ సమాజ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్ అహ్మద్ బ్రహ్మ పతాక ప్రతిష్ఠాపన చేసి, బ్రహ్మ ధర్మప్రతిజ్ఞ చేయించారు. సమాజం ప్రతినిధులు ఎం. రంగయ్య, అజయ్ గౌతం తదితరులు ఉపనిషన్మంత్ర పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుగా హాజరైన గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కామరాజు సుగుణ రత్నాకర్ హాజరయ్యారు. దివంగత శ్రీ దాకారపు అప్పారావు రచించిన అఖిల భారత బ్రహ్మసమాజ చరిత్ర, బ్రహ్మ గీతాంజలి గ్రంథాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రబ్రహ్మ సమాజం అధ్యక్షుడు చల్లా కేషవచంద్, జోత్స్న, మదన్ మోహన్, సుదర్శన్, మధుబిందు, రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సందేశము

ధర్మసాధని మార్చి 2018 లో డా॥ గోగులపాటి లక్ష్మీపతి గారు ఆచార్య పున్నావఝ్ఝుల సీతారామ బ్రహ్మంగారి జీవిత విశేషాలను చాలా చక్కగా విశదీకరించారు. దీనితో తెలియని బ్రహ్మధర్మ అనుయాయులకు వారందించిన సేవలు వెలుగులోకి వచ్చాయి. ప్రచురించిన మీ సంపాదక వర్గానికి నా హృదయత్పూర్వక ధన్యవాదములు.

– సిలువేరు సుదర్శన్
భాగ్యనగరము.

# Message

Sri Ravi Shankar Banda Garu,
Pranams,

In Dharma Sadhani March - 2018 issue K. Rajini in her Article 'Sri Raghupati Venkata Ratnam Naidu' enlightened us with "Social Purity Association".

I thank Editorial board for publishing it.

- Siluveru Sudharshan

## విరాళములు

| తేది | దాత పేరు | సొమ్ము | సందర్భము |
|---|---|---|---|
| 01.03.2018 | శ్రీ సిలువేరు సుదర్శన్ | 928/- | 1. ద్వితీయ పుత్రుడు ఓం ప్రకాశ్‌గారి 46వ జన్మదినం (మే 3)<br>2. తమ 55వ వివాహ వార్షిక ఉత్సవం (మే 17)<br>3. కుమార్తె గుండేటి భారతి, చక్రధర్ వివాహ నిశ్చితార్థం (31వ వార్షిక ఉత్సవము (మే 17)<br>4. మాతృమూర్తి లక్ష్మీదేవి గారి వర్ధంతి (మే 25)<br>5. ప్రథమ పుత్రుడు మధుసూధన్, శిరీష దంపతుల వివాహ 21వ వార్షికోత్సవం (మే 31)<br>6. అత్తగారు చౌటి లక్ష్మీబాయి 13వ వర్ధంతి (జూన్ 6)<br>7. ఓం ప్రకాశ్ ద్వితీయ పుత్రుడు అనిరుధ్ 11వ జన్మదినం (జూన్ 7)<br>8. గుండేటి భారతి గారి ప్రథమ పుత్రుడు హర్షల్ 28 వ జన్మదినం (జూన్ 9) |
| 25.03.18 | డా॥ జ్యోత్స్న ఇలియాస్ | 10,000/- | 1. తండ్రి ఆచార్య పి. సీతారామ బ్రహ్మం గారి జ్ఞాపకార్థం జనవరి 2018 సంచిక ప్రచురణకు విరాళము. |

**వీరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.**

**గమనిక :** ధర్మసాధనిలోని జనవరి 2014 నుండి నవంబర్ 2016 వరకు ప్రచురింపబడిన యజుర్వేదము 40వ అధ్యాయంలోని శ్లోకాలను సంకలనం చేసి పుస్తకరూపంలో ప్రచురించాము. **వాజసనేయ సంహిత** పేరుతో ప్రచురించబడిన ఈ పుస్తకం ఉచితముగా లభ్యమగుచున్నది. ఆసక్తి గలవారు ఈ పుస్తకం కొరకు క్రింది అడ్రస్‌కుగానీ, ఫోన్ నెంబర్‌లకు గానీ లేదా email కు సంప్రదించగలరు.

**చిరునామా:** హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజ మందిరము, హనుమాన్ టేక్‌డి, అబిడ్స్, హైదరామాద్-500 001.
టెలిఫోన్ నంబర్: 07093927442, 07093927443
email: info@dharmasadhani.org website: www.dharmasadhani.org

# బ్రహ్మ సమాజ క్యాలెండర్
## (ప్రాముఖ్యము గల దినములకు అనుగుణముగా)

**- చల్లా కేశవచంద్**

బ్రహ్మసమాజ ముఖ్య పండుగలు, ప్రముఖుల జయంతి, వర్ధంతుల సమాహారం కూర్చడానికి ప్రయత్నించాము. ఇది ప్రారంభం. ఇంకా ఎంతోమంది ప్రముఖుల పేర్లు ఇందులో వచ్చి ఉండకపోవచ్చును. కనుక మీ స్ఫురణకు వచ్చిన ఇతర ప్రముఖుల వివరములు పంపితే ఈ క్యాలెండర్‌ను ఇంకా విస్తృతము చేయగలుగుతాము. మీ అందరి సహకారము ఆశిస్తున్నాము. ఈ సంచికలో మే మరియు జూన్ నెలల క్యాలండర్‌ను ప్రచురించాము.

**సంపాదకులు**

### ఏకం ఏవా అద్వితీయం బ్రహ్మం సన్నామ రూప వివర్జితం

ఓం అద్వితీయాయ నమ: ఓం కాలాంతకాయ నమ:

| మాసము: మే | | మాసము: జూన్ | |
|---|---|---|---|
| తేది: | | తేది: | |
| 1 | ఇప్పగుంట సుబ్బకృష్ణయ్య వర్ధంతి (1955) | 3 | తారకం జయంతి (1903) |
| 1 | భాగ్యరెడ్డి వర్మ జయంతి | 6 | చల్లా వెంకట సుబ్బారావు వర్ధంతి (1981) |
| 5 | జయంతి వెంకట నారాయణ వర్ధంతి (1943) | 12 | వివేకానంద జయంతి |
| 7 | రవీంద్రనాథ్ ఠాగోర్ జయంతి | 18 | చింతాబత్తిన వెంగళయ్య వర్ధంతి (2005) |
| 14 | ఆకురాతి పట్టాభి రామయ్య వర్ధంతి (2004) | 19 | మంగుళూరు రాజ్యలక్ష్మి వర్ధంతి (2002) |
| 15 | మహర్షి దేవేంద్రనాథ్ ఠాగోర్ జయంతి (1817) | 21 | ఆర్ సి గురుమూర్తి వర్ధంతి (2006) |
| 18 | సాధారణ బ్రహ్మసమాజ ప్రతిష్ఠాపన దినోత్సవం | 23 | యండమూరి వెంకట రమణ వర్ధంతి (2001) |
| 18 | గోగులపాటి రామమోహన్ వర్ధంతి (1998) | 26 | యండమూరి వెంకట రత్నం జయంతి (1935) |
| 20 | పి. సీతారామ బ్రహ్మం జయంతి (1912) | 29 | జ్ఞానాంబ వర్ధంతి |
| 20 | యండమూరి వెంకట రత్నం వర్ధంతి (2011) | | |
| 22 | శ్రీరాజా రామ్మోహన్‌రాయ్ జయంతి (1772) | | |
| 23 | జయంతి వెంకట నారాయణ వర్ధంతి | | |
| 26 | రఘుపతి వెంకటరత్నంనాయుడు వర్ధంతి (1939) | | |
| 27 | కందుకూరి వీరేశలింగంపంతులు వర్ధంతి (1919) | | |
| 27 | ప్రతాపచంద్ర ముజుందార్ వర్ధంతి | | |
| 27 | జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి (1964) | | |
| 30 | గుడిసేవ సుబ్బయ్య వర్ధంతి | | |